
## జైల్లో దుర్గా పూజ సందడి

పండుగ వచ్చిందంటే చాలు.. ప్రతీ ఇంట్లోనూ ప్రత్యేక వంటకాలతో సందడి నెలకొంటుంది. అయితే, ఆ పండుగ ఆనందాన్ని నాలుగు గోడల మధ్య శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు కూడా అందించేందుకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ముందుకొచ్చింది. దుర్గా పూజ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జైళ్లలో ఖైదీల కోసం నాలుగు రోజుల పాటు ప్రత్యేక మెనూను ఏర్పాటు చేసింది. ఈసారి వారి మెనూలో బిర్యానీతో పాటు చైనీస్ వంటకాలను కూడా చేర్చడం విశేషం.


# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక



సూర్యాపేట | సోమవారం | 29-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:198 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## ఆర్ఎస్ఎస్‌కు 100 ఏళ్లు పూర్తి

- ప్రశంసించిన ప్రధాని మోదీ
- విజయదశమి సందర్భంగా 100 సంవత్సరాలు పూర్తి
- రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) "అపూర్వమైన, స్ఫూర్తిదాయకమైన" ప్రయాణం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్28, (నిజం చెప్తుతాం)**

విజయదశమి సందర్భంగా 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) "అపూర్వమైన, స్ఫూర్తిదాయకమైన" ప్రయాణాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం ప్రశంసించారు. తన నెలవారీ రేడియో కార్యక్రమం మన్ కీ బాత్ 126వ ఎపిసోడ్‌ను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడుతూ... ఈ విజయదశమి చాలా ప్రత్యేకమైనది. ఈ రోజుకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ శతాబ్దపు ప్రయాణం అద్భుతమైనది, అపూర్వమైనది, స్ఫూర్తిదాయకం అని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్యానికి ముందు భారతదేశంలో గుర్తింపు సంక్షోభం మధ్య సంఘ్ ఏర్పడిందని గతంలో ఆర్ఎస్ఎస్‌లో భాగమైన ప్రధాని మోదీ అన్నారు. 100 ఏళ్ల క్రితం ఆర్ఎస్ఎస్ స్థాపించబడినప్పుడు దేశం శతాబ్దాలుగా బానిసత్వ గొలుసులలో బంధించబడిందని వాపోయ్యారు. శతాబ్దాల పాటు కొనసాగిన ఈ బానిసత్వం మన ఆత్మగౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీసిందని, ప్రపంచంలోని పురాతన నాగరికత గుర్తింపు సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది.

### భవిష్యత్తు తరాల కోసం

# ఫ్యూచర్ సిటీ

**ఫ్యూచర్ సిటీలో 500 ఫార్చ్యూన్ కంపెనీలు కొలువు తీరాలన్నది నా స్వప్నం**

- రావిర్యాల-ఆమన్ గల్ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్-1కు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన
- ఫ్యూచర్ సిటీపై కొందరు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు
- గత పాలకుల నుంచి మంచి ఉంటే నేర్చుకోవాలి
- ఎన్నాళ్లన్ని ఇంకా విదేశాల గురించి చెప్పుకుంటాం
- రాష్ట్ర అభివృద్ధి పనుల వల్ల కొందరికి ఇబ్బందులు కలగవచ్చు
- ఫ్యూచర్ సిటీ విషయంలో చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్28, (నిజం చెప్తుతాం)**

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీరా?న్‌పేటలో దాదాపు 30 వేల ఎకరాల్లో నిర్మించే ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనానికి, రావిర్యాల-ఆమన్ గల్ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్-1కు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం మీరా?న్‌పేటలో ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ మాట్లాడుతూ... ఫ్యూచర్ సిటీపై కొందరు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, తనకు ఇక్కడ భూములు ఉన్నందువల్లే ఫ్యూచర్ సిటీ కడుతున్నానని అంటున్నారని సీఎం పేర్కొన్నారు. నా కోసం కాదు.. భవిష్యత్తు తరా కోసం ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నామని చెప్పారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు ముందుతరాల కోసం ఆలోచించారు. అందువల్లే హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్ పోర్ట్, ఓఆర్ఆర్ వచ్చాయని, గత పాలకుల నుంచి మంచి ఉంటే నేర్చుకోవాలని వ్యాఖ్యానించారు. ఎన్నాళ్లన్ని ఇంకా విదేశాల గురించి చెప్పుకుంటాం.. మనం కూడా అలా తయారు కావాలి కాదా.. అని అన్నారు.



### మత్స్యకారులను విడుదల చేసిన

# శ్రీలంక

- ఈ నెల 26న నలుగురు జాలర్లను భారత్ కు అప్పగించిన శ్రీలంక కోస్ట్ గార్డ్
- ఈ నెల 30న కాకినాడకు చేరుకోనున్నట్లు అధికారుల వెల్లడి
- స్వదేశానికి రప్పించడంలో ఏపీ ప్రభుత్వం చొరవ

**అమరావతి, సెప్టెంబర్28, (నిజం చెప్తుతాం)**

శ్రీలంకలోని జాఫ్నా జైలులో నిర్బంధంలో ఉన్న నలుగురు కాకినాడ జాలర్లు విడుదలయ్యారు. వారు స్వదేశానికి తిరుగు పయనమయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏపీ భవన్ నుంచి జాలర్ల విడుదలకు తక్షణ చర్యలు చేపట్టడంతో శ్రీలంక ప్రభుత్వం స్పందించి వారిని విడుదల చేసింది. శ్రీలంక కోస్ట్ గార్డ్ సిబ్బంది ఈ నెల 26న నలుగురు జాలర్లను భారత్ కు అప్పగించారు.



### బీసీసీఐ కొత్త అధ్యక్షుడిగా

# మిథున్ మన్హాస్

- బీసీసీఐ కొత్త బాస్ గా మాజీ క్రికెటర్
- రోజర్ బిన్నీ స్థానంలో మిథున్ మన్హాస్ ఏకగ్రీవంగా ఎన్నిక
- వార్షిక సర్వసభ్య సమావేశంలో కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్28, (నిజం చెప్తుతాం)**

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) నూతన అధ్యక్షుడిగా మాజీ క్రికెటర్ మిథున్ మన్హాస్ ఎన్నికయ్యారు. ఆదివారం బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో (ఏజీఎం) ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. సౌరవ్ గంగూలీ, రోజర్ బిన్నీల తర్వాత ఈ అత్యున్నత పదవిని అలంకరించిన మూడో మాజీ క్రికెటర్‌గా 45 ఏళ్ల మన్హాస్ నిలిచారు.

### రాష్ట్రంలో అభివృద్ధికి

# కుంటుపడింది


**మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

- ఇప్పుడున్న సిటీని ముంచేసి ఫ్యూచర్ సిటీని కడతాడట
- రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అంత అధ్వాన్నంగా ఉంది
- కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నికల రూపంలో ప్రజలకు మంచి అవకాశం



**హైదరాబాద్, సెప్టెంబర్28, (నిజం చెప్తుతాం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లతో విరుచుకుపడ్డారు. 'ఇప్పుడున్న సిటీని ముంచేసి ఫ్యూచర్ సిటీ కడతాడట' అంటూ ఆయన ఎద్దేవా చేశారు. సిటీకి మెట్రోను రద్దు చేసి ఫ్యూచర్ సిటీకి మెట్రో ప్రణాళిక వేయడంలోనే రేవంత్ రెడ్డి చావు తెలివితేటలు బయటపడ్డాయని మండిపడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని రేవంత్ రెడ్డి సొంత పార్టీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వ్యాసాలు రాస్తున్నాడని కేటీఆర్ గుర్తుచేశారు.



### ఛత్తీస్‌గఢ్‌లో

# ఎదురుకాల్పులు

- ముగ్గురు నక్సలైట్లు హతం
- చింద్ ఖేడ్ కొండ-అటవీ ప్రాంతంలో భద్రతా దళాల బృందం సెర్చ్ ఆపరేషన్

ఛత్తీస్‌గఢ్: ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులోని ధమ్తారి, కాంకేర్ జిల్లాల్లో భద్రతా దళాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఒడిశా సరిహద్దులోని కాంకేర్, ధమ్తారి సమీపంలోని చింద్ ఖేడ్ కొండ-అటవీ ప్రాంతంలో భద్రతా దళాల బృందం సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు సమాచారం. అప్పటికే అక్కడ నక్సలైట్లు దాక్కుని ఉన్నారని సైనికులను గుర్తించిన వెంటనే నక్సలైట్లు కాల్పులు జరిపారు. అప్రమత్తంగా ఉన్న భద్రతా దళాలు వెంటనే స్పందించి జరిపిన భారీ కాల్పుల్లో ముగ్గురు నక్సలైట్లు అక్కడికక్కడే మరణించారు.

### ఏపీలో తగ్గనున్న


# విద్యుత్ ఛార్జీలు

- ట్రూడౌన్ ప్రకటించిన కూటమి సర్కారు
- గత ప్రభుత్వ హయాంలో పెంచిన ఛార్జీలను తిరిగివ్వనున్న విద్యుత్ శాఖ




**అమరావతి, సెప్టెంబర్28, (నిజం చెప్తుతాం)**

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గత ప్రభుత్వం మోపిన విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ట్రూఅప్ పేరుతో వైసీపీ ప్రభుత్వ హయాంలో వసూలు చేసిన సుమారు 923.55 కోట్లను ప్రస్తుతం మినహాయించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు ఏపీఈఆర్సీ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నవంబర్ నెల నుంచి వచ్చే ఏడాది అక్టోబర్ వరకు విద్యుత్ బిల్లుల భారం తగ్గనుంది.



### వాహనదారులకు

# బిగ్ రిలీఫ్

- సెప్టెంబర్ 30 గడువంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదన్న రవాణాశాఖ
- వాహనదారులకు ఎలాంటి జరిమానాలు విధించడం లేదని స్పష్టత

పాత వాహనాలకు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు (హెచ్ఎస్ఆర్పీ) మార్చుకోవాలంటూ జరుగుతున్న ప్రచారంపై రవాణా శాఖ అధికారులు స్పష్టతనిచ్చారు. సెప్టెంబర్ 30వ తేదీలోగా ఈ ప్లేట్లు బిగించుకోకపోతే జరిమానాలు తప్పవనే వార్తల్లో నిజం లేదని, వాహనదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు.

### అందుకే ఆ కీలక బాధ్యతల నుంచి

# తప్పుకున్నా

- వయసు 75 ఏళ్లు నిండటంతోనే సీపీఐ జాతీయ కార్యదర్శి పదవి నుంచి తప్పుకున్నానన్న కె నారాయణ
- వయసు నిబంధనలో పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి మినహాయింపు ఇచ్చారని వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబర్28, (నిజం చెప్తుతాం)**

సీపీఐ జాతీయ కార్యదర్శి పదవి నుంచి సీనియర్ నేత కె. నారాయణ తప్పుకున్న విషయం విదితమే. ఆయన ఇటీవల సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సీపీఐ కీలక పదవి నుంచి తాను ఎందుకు తప్పుకోవాల్సి వచ్చిందో ఆయన వివరణ ఇచ్చారు. తన వయసు 75 ఏళ్లు నిండటంతోనే సీపీఐ జాతీయ కార్యదర్శి పదవి నుంచి తప్పుకున్నట్లు కె. నారాయణ తెలిపారు. ఢిల్లీలోని సీపీఐ కేంద్ర కార్యాలయంలో నిన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. '75 ఏళు నిండిన నేతలు కీలక పార్టీ పదవుల్లో కొనసాగకూడదని చండీగఢ్‌లో జరిగిన జాతీయ మహాసభలలో నిర్ణయం తీసుకున్నారు.



### తెలంగాణ గ్రూప్-2 తుది

# ఫలితాలు విడుదల

- టీజీపీఎస్సీ గ్రూప్-2 ఫైనల్ ఫలితాలు శనివారం విడుదల
- మొత్తం 783 ప్రభుత్వ ఉద్యోగాలకు అభ్యర్థుల ఎంపిక పూర్తి
- 5.5 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా తుది జాబితా ప్రకటన




**హైదరాబాద్, సెప్టెంబర్28, (నిజం చెప్తుతాం)**

తెలంగాణలో గ్రూప్-2 ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది అభ్యర్థుల నిరీక్షణకు తెరపడింది. 2022 నోటిఫికేషన్‌కు సంబంధించిన 783 గ్రూప్-2 పోస్టుల తుది ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నేడు ప్రకటించింది. ఇందులో ఒక పోస్టు భర్తీ కాలేదు. టీజీపీఎస్సీ తాజా ప్రకటనతో ఎంపికైన అభ్యర్థుల కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగిన రాత పరీక్షలకు సుమారు 2.5 లక్షల మందికి పైగా హాజరయ్యారు.

# భూపాలపల్లిలో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు.

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 28:భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా విగ్రహానికి పాలాభిషేకం ఆమ్ ఆద్మీ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో వున్న భగత్ సింగ్ విగ్రహానికీ నివాళు లర్పించిన అనంతరం పాలాభిషేకం చేయడం జరిగిందని ఆమ్ ఆద్మీ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ నాగుల అరవింద్ ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం 23 సంవత్సరాల వయసులోనే ప్రాణాలు కోల్పోయిన గొప్ప మహానీయుడు భగత్ సింగ్ అని అన్నారు బ్రిటిష్ తెల్ల దొరలను గడగడలాడించిన గొప్ప యోధుడు భగత్ సింగ్ అని దేశంలో ఉన్న యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని వారి కోరారు భగత్ సింగ్ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న తీరు ఎందరికో ఆదర్శమని అన్నారు, వారి ఆశయాలను ఆమ్ ఆద్మీ పార్టీ కొనసాగిస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి, వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని



వారి కోరారు భగత్ సింగ్ కు భారతరత్న అవార్డు ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు భగత్ సింగ్ ఆశయాలను మేము కొనసాగిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి రాకేష్ ఆమ్ ఆద్మీ పాట యువజన విభాగం జిల్లా కన్వీనర్ కొండ్ర సాయి తేజ తదితరులు పాల్గొన్నారు

# వేపల సింగారం మిట్ట గూడెం మండల ప్రాథమిక పాఠశాల యందు బతుకమ్మ సంబరాలు


హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 28 నిజం చెపుతాం న్యూస్ (రూరల్ హుజూర్నగర్ మండలం రేపల్లె సింగారం గ్రామంలో మిట్టి గూడెం మండల ప్రాథమిక పాఠశాల యందు ఏడవ రోజు బతుకమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది ఏడవ రోజు వేపకాయ బతుకమ్మ ను మహిళా సోదరులు తయారు చేసుకొని మండల ప్రాథమిక పాఠశాల యందు తీసుకుని వచ్చి ఆటపాటలతో నిర్వహించడం జరిగినది తెలంగాణ సంస్కృతి బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో మహిళా సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో బతుకమ్మ ఉత్సవాల్లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మహిళ సోదరులకు పదిమందికి చీరల పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి మాజీ ఎంపీటీసీ రెక్కల శంబిరెడ్డి పెద్దారపు భవాని శంకర్ ఉస్తాల సాయి రెడ్డి బత్తుల



ఆదినారాయణ సారెడ్డి భాస్కర్ రెడ్డి కర్ణ వెంకట రెడ్డి నాగిరెడ్డి జ్యోజిరెడ్డి నంది రెడ్డి సైదిరెడ్డి సామల హరి లీల బ్రహ్మరెడ్డి గుజ్జుల గోవింద్ రెడ్డి చడ పంగువెంకటేశ్వర్లు రేగళ్ల శ్రీనివాస్ కుందూరు శ్రీనివాస్ రెడ్డి పులివెందుల వీరయ్య గోపిరెడ్డి బ్రహ్మరెడ్డి మోహన్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు బతుకమ్మ ఉత్సవాల మహిళా సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించడం జరిగినది

# అక్టోబర్ 3 న,దసరా పండుగ జరుపు కొనుటకు సెలవు దినం ప్రకటించాలి..సిఐటియు

రామగుండం సెప్టెంబర్ 28, (నిజం న్యూస్) శ్రామిక భవన్ ఆఫీసులో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజా రెడ్డి మాట్లాడుతూ,ఈ సంవత్సరం అక్టోబర్ 2న గాంధీ జయంతి, దసరా పండుగ ఒకేరోజు వచ్చిన సంగతి తెలిసినదే. తెలంగాణ సాంప్రదాయంలో దసరాకు ఆడబిడ్డలు, అల్లుళ్లు,కొడుకులు, కూతుళ్లతో ఇంటిల్లిపాది జరుపుకునే అతిపెద్ద పండుగ.అక్టోబర్ 2 గాంధీ జయంతి వచ్చినందున ఆరోజు మాంసం అమ్మకపోవడం వలన పండగ ఆనందదాయంగా జరుపుకోవడం వీలుకాదు.




ఇటువంటి సందర్భంలో..కోల్బెల్టు వ్యాప్తంగా కార్మిక కుటుంబాలు అక్టోబర్ 2న కాకుండా అక్టోబర్ 3న దసరా పండుగ జరుపుకుంటారని. అందువలన అక్టోబర్ 3న పండుగ జరుపుకోవడానికి వేతనంతో కూడిన సెలవు దినం ప్రకటించ వలసిందిగా.. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు తరఫున సింగరేణి సిఎండి ఎన్ బలరాంకి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.కోలిండియాలో అక్టోబర్ 2న దసరా,గాంధీ జయంతి వచ్చినందున వెస్టన్ కోల్ఫీల్డ్ లో రాఖీ పండుగను సెలవు దినంగా ప్రకటించిన విషయం తెలిసినదే.అదే విధంగా సంస్థలో పనిచేసే ఉద్యోగులకు దసరా కానుకగా సెలవును అక్టోబర్ 3కు మార్చి కార్మికులు తమ యొక్క కుటుంబ సభ్యులతో ఆనందదాయకంగా గడుపుకునే అవకాశం కల్పించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో.. ఆర్జీవన్ అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి,మెండె శ్రీనివాస్,పెద్దపల్లి శశికిరణ్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

– హుజూర్ నగర్ సెప్టెంబర్ 29 నిజం చెపుతాం న్యూస్ పోంచర్ల నగరం (హుజూర్ నగర్) పట్టణంలోని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మల్లన్న నగర్ (సీతారాం బస్తీ) కాలనీలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆదివారం నిర్వహించిన శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా వారణాసి కిశోర్ మాట్లాడుతూ దేశ సేవలో ఆర్ఎస్ఎస్ ఎప్పుడు ముందంజలో ఉంటుందన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటుకు కాకుండా ఆర్ఎస్ఎస్ లోహపటచేరి దేశ సేవలో నిమగ్నం కావాలన్నారు. మరియు శతాబ్ది ఉత్సవ సందర్భంగాఆర్ఎస్ఎస్ భాగంలో ఉండే పంచ పరివర్తన్ లో ఉండే ఐదు విషయాలను వివరించడం జరిగింది. ఆర్ఎస్ఎస్ లో ఒక వ్యక్తికి కాకుండా కాషాయ ధ్వజానికి పూజ చేయడం జరుగుతుందని ఇది ఒక ఆర్ఎస్ఎస్ లోనే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర్ కార్యవాహ



సముద్రాల సంతోష్ కుమార్,సహా కార్యవాహ రాపోలు నాగ ప్రవీణ్, నగర శారీరక ప్రముఖ్ చిన్నపల్లి నరసింహ,సూర్యాపేట జిల్లా రహదారి ప్రముఖ్ ఇందిరాల రాంబాబు, నగర ధర్మజాగరన ప్రముఖ్ గొట్టేపాకిరణ్,శాఖ కార్యవాహ జక్కుల శ్రీకాంత్, బస్తీ ప్రముఖ్ చెక్కల అంజి కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఓన్ సోర్స్ రెవెన్యూ శిక్షణ

తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ఆర్థిక వనరులు సమకూర్చుకొనుట (ఓన్ సోర్స్ రెవెన్యూ) పై శుక్ర,శనివారం రెండవ రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో గౌరవ మండల అధ్యక్షురాలు తేతలి సుమ సూర్య చంద్రారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో ఎన్. జాన్ మిల్టన్, పరిపాలనాధికారి వి.ఎన్. ప్రసాద్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టి. వెంకటకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి తోసిపూడి, ఊలపల్లి పంచాయతీ కార్యదర్శి, జి ఆర్–వి పంచాయతీ కార్యదర్శి డి. శ్రీనివాస్ మాస్టర్ ట్రైనర్లుగా మార్గనిర్దేశం చేశారు. రెండు రోజుల పాటు కొనసాగిన శిక్షణ కార్యక్రమం శనివారంతో విజయవంతంగా ముగిసిందని తెలియజేశారు.




# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 28 నిజం చెబుతాం న్యూస్2000–2022 ఇంటర్ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆత్మీయంగా పలకరించుకొని సంతోషాలు పంచుకున్న మిత్ర బృందం హుజూర్ నగర్ పట్టణంలోని నాటి వేవేక వర్ధిని జూనియర్ కళాశాల మొదటి బ్యాచ్ స్టూడెంట్స్ ఆదివారం లక్ష్మి నర్సింహా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో 2000–2002 లో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు 23 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం సంతోషంగా సంబరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆనాటి అధ్యాపకులను ఆహ్వానిం చి సన్మానిచడం తో పాటు ఒకరినొకరు పలకరించు కొని యోగక్షేమాలు తెలుసుకొని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మంచికంటి సత్యనారాయణ, బెల్లంకొండ ప్రసాద్ ఆదిమూలం శ్రీనివాస్, రమణారెడ్డి, నాగుల్ మీరా, ఖాసిం, పూర్వ విద్యార్థులు



సీఐ సురేష్, చంద్రశేఖర్, డాక్టర్ ఆర్. శ్రీనివాస్, హసన్, సతీష్ రెస్పెక్టసాయి, కాశి, కల్పనా వసంత, లత, రాధిక, సుమలత కవిత ఇతర విద్యార్థులు పాల్గొన్నారు

# పుసులూరు రంగయ్య మరణం పార్టీకి తీరని లోటు.

**-సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి.**

బయ్యారం:సెప్టెంబర్.28.(నిజం చెపుతాం)బయ్యారం మండల సిపిఐ మాజీ కార్యదర్శి పుసులూరి రంగయ్య శనివారం అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం ఆయన భౌతిక గాయానికి ప్రముఖుల ఘన నివాళులు అర్పించారు.అనంతరం రంగయ్య అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో, బయ్యారం ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం అనేక పోరాటాలలో పాలుపంచుకొని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని అన్నారు. బయ్యారం మండల కేంద్రంలో ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడేవారని,కార్మికుల,ఉద్యోగస్తుల పేద ప్రజల పక్షాన నిలబడి బయ్యారం మండలంలో తనదైన ముద్ర వేశారన్నారు.అనునిత్యం పేద ప్రజల పక్షాన పోరాటాలు చేసి, తెలంగాణ ఉద్యమంలో కూడా ఆయన పాత్ర మరువలేదన్నారు.ఆయన మరణం పార్టీకి తీరని లోటని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోతామని బి.విజయసారథి అన్నారు.రంగయ్య అంతిమయాత్రలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే



గుమ్మడి నరసయ్య,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.అజయ్ సారథి రెడ్డి,నల్లు సుధాకర్ రెడ్డి,కట్టబోయిన శ్రీనివాస్, చిన్న చంద్రన్న,సారయ్య,నాగయ్య, సారిక శ్రీను,జంపాల వెంకన్న,నాదేండ్ల పద్మ, పెరుగు కుమార్,చింత కుంట్ల వెంకన్న,మామిండ్ల సాంభ లక్ష్మి, నెల్లూరి నాగేశ్వర్ రావు,కర్ణం రాజన్న, తండా సందీప్, రమేష్, కళింగ రెడ్డి,రాజు,శ్రీను,రమేష్,బిక్షం,ఇంకా వందలాదిమంది కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

# 18వ వార్డులోదేవీ నవరాత్రులు సందర్భంగా అన్నదాన కార్యక్రమం





హుజూర్ నగర్ సెప్టెంబర్ 28 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణంలో ని18 వ వార్డులో పీర్ల చావిడి సెంటర్లో ఏర్పాటుచేసిన దేవి నవరాత్రుల సందర్భంగా కనకదుర్గమ్మ విగ్రహాన్ని దర్శించుకుని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు...అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అజీజ్ పాషా, జక్కుల మల్లయ్య,సమ్మెట సుబ్బరాజు,చిట్యాల అమర్నాథ్ రెడ్డి, బండి నాగేశ్వరరావు బండి సుధా సాక్షి చారి.నరసింహ చారి,కోల మట్టయ్య చారి,చంద్రశేఖర్,హైమేష్ తదితరులు పాల్గొన్నారు

# సౌత్ జోనుకు ఎంపికైన కబడ్డీ క్రీడాకారుడు

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 27 నిజం చెపుతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం వేపల్ల సింగారం గ్రామం మాలోతు నాగరాజు సౌత్ కు ఎంపిక కావడం జరిగినది ఈమధ్య జరిగినటువంటి నల్గొండ జిల్లా మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహించిన యూనివర్సిటీ కబడ్డీ పోటీల్లో కె ఆర్ ఆర్ కాలేజీలో చదువుతున్న మాలోత్ నాగరాజు కబడ్డీ క్రీడలో ప్రతిభ కనబరిచి సౌత్ జోన్ కు ఎంపిక అయినట్టుగా ఆ ఆ కళాశాల పి ఈ టి ఫ్రాన్సిస్ తెలిపినారు రేపు జరగబోయే కర్ణాటకలో వచ్చే నెల 4 నుండి ఏడో తారీఖు వరకు నిర్వహించే సౌత్ జోన్ కబడ్డీ పోటీలు పాల్గొంటారని వారు చెప్పినారు నిరుపేద



కుటుంబంలో జన్మించిన మట్టిలో మాణిక్యంగా చిన్నతనం నుండే కబడ్డీ క్రీడలో మంచి మెళుకువలు నేర్చుకొని కబడ్డీ క్రీడను ఆస్వాదిస్తున్న నాగరాజు ముందు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పుట్టిన ఊరికి పేరు తేవాలని వారు అన్నారు నాగరాజును వారితోపాటు తమ కాలేజీలో చదువుకుంటున్నటువంటి విద్యార్థులు మిగతా నాగరాజ్ తో పాటు ఆరుగురు విద్యార్థులు కబడ్డీ పోటీలకు ఎంపికైన వారందరినీ ఈరోజు కళాశాల యందు ఘనంగా సన్మానించడం జరిగినది సన్మానాలతో మురిసిపోకుండా మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించేవరకు కష్టపడాలి అని వారు తెలిపినారు

# జల్సాలకి అలవాటు పడి చోరీలు చేస్తున్న ముఠా సభ్యులు అరెస్ట్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం):-నిజామాబాద్ జిల్లా లో నిందితుల అరెస్ట్ వివరాలు వెల్లడించిన కమీషనర్ అఫ్ పోలీస్,పి.సాయి చైతన్య ఐపీఎస్ దర్యాప్తు అదికారుల పేర్లు:బి. శ్రీనివాస్ నార్త్ రూరల్ సర్కిల్ఇన్స్పెక్టర్,ఎం.గంగాధర్ ఎస్.ఐ పి.ఎస్ టౌన్–వి.ఫిర్యాది వివరములు:వేలేటి పవన్ శర్మ, తండ్రి పేరు: వేలేటి గౌరీ శంకర్ శర్మ, వయసు: 45 వయస్ కులం: బ్రాహ్మణ్,వృత్తి :పౌరోహిత్యం,నివాసం: బ్రాహ్మన్సకాలనీ,నాగారం,నిజామాబాద్.నేరస్తుల వివరాలు:అక్యుస్డ్ ఎ -4 – షేక్ సల్మాన్ ఏ సోనూ,తండ్రి పేరు: షేక్ అఫ్సర్,వయసు: 25 వయస్, కులం: ముస్లిం,వృత్తి: మేస్త్రి,నివాసం:డ్రైవరు కాలనీ,ధర్మపురి హీల్స్, నిజామాబాద్.అక్యుస్డ్ ఎ-5– మరాటి ఆకాశ్ రావు తండ్రి పేరు: రవి,వయసు:20 వయస్,కులం: మరాటి, వృత్తి: ఆటో డ్రైవరు,నివాసం: దొడ్డికోమురయ్య కాలన్ నిజామాబాద్.అక్యుస్డ్ ఎ -1- షేక్ సాదక్(నిందితుడు పరారీలో కలదు)అక్యుస్డ్ ఎ -2- వినోద్ రమేశ్ చౌహాన్ (నిందితుడు పరారీలో కలదు)అక్యుస్డ్ ఎ -3- ముక్తే సాయినాథ్(నిందితుడు పరారీలో కలదు)అరెస్టు చేసిన తేదీ, స్టలము :అక్యుస్డ్ అప్రెహేండెడ్ ఆన్. 28.09.2025 ఎ ట్ డబల్ బెడ్ రూమ్ అపార్ట్మెంట్స్ చౌరస్తా,నిజామాబాద్.నిందితుల నుండి రికవరీ చేసినది:1). మాంగో హారం %–% 4 తులాలు 2). పథకాల హారం %–% 2 తులాలు,3).నల్ల పూసల హారం %–% 2 తులాలు, 4). నెక్లెస్ %–%2 తులాల, 5). నల్ల పూసల హారం %–%1 తుల,6). నెక్లెస్ %–%2 తులాల, 7).నెక్లెస్ %–3_%్వా తులాల,8).2.బ్యాంగిల్స్ %–%2 తులల, 9). కంకణాలు %–్వా% తుల, 10).10 పైర్స్ అఫ్ ఇర్ రింగ్స్ %–% 5 తులాల,11). పాపిడి బిళ్ళ %–్వా% తుల ల,12). బ్రాసులెట్ %–%1




తుల ల,13).రుద్రాక్ష %–%8 గ్రామ్స్,14).4 రింగ్స్ %–%2 తులాల15). ఓం షేప్ లాకెట్ %–%12 గ్రామ్స్,16). నోస్ ఆర్నమెంట్ (ముక్కు పోగు) 4 గ్రామ్స్,17). వన్ ్వా తుల గోల్డ్ రింగ్ (మొత్తంగా దాదాపు 31 తులాల బంగారం)18).ఆటో బి.నెంబర్.టీజీ 16 టీ 2950, 19).రెడ్ మీ మొబైల్ ఫోన్ అఫ్ ఎ - 5.నిందితులను ప్రస్తుతం అరెస్ట్ చేసిన నేరము వివరములు:సి ఆర్. నంబర్:194/2025 యు /స్ 331(4),305(%ఖ%) 61(2) ఆర్/ డబ్ల్యూ 3(5) బిఎన్ఎస్ అఫ్ పీస్ టౌన్–వి నిజామాబాద్ కేసు యొక్క వివరాలు:కేసు యొక్క వివరాలు ఏమనగా తేది:23.09.2025 రోజున ఫిర్యదిదారుడు వేలేటి పవన్ శర్మ,తండ్రి పేరు:వేలేటి గౌరీ శంకర్ శర్మ,వయసు: 45 వయస్ కులం: బ్రాహ్మణ్, వృత్తి :పౌరోహిత్యం,నివాసం: బ్రాహ్మన్స్ కాలనీ,నాగారం,నిజామాబాద్ ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ వచ్చి తన ఇంట్లో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి దాదాపు 33 తులాల బంగారం,25 తులాల వెండి,నగదు రూ.30,000/– దొంగిలించారు అని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి,దర్యాప్తు ప్రారంబించినాము..ఈ కేసు చేధనకు నిజామాబాద్ డివిజన్ అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్,ఎల్.రాజా వెంకట్ రెడ్డి అధ్వర్యంలో రెండు టీం లుగా ఏర్పడి బి.శ్రీనివాస్ నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్,ఎం. గంగాధర్ సబ్ ఇన్స్పెక్టర్,క్రైమ్ టీమ్,పిఎస్ టౌన్–వి.సిబ్బంది కేసును వివిధ కోణాలలో పరిశోధించి ఇట్టి దొంగతనం కేసులో నిందితులు గా ఉన్న షేక్ సల్మాన్,సోనూ,మరాటి ఆకాశ్ ల ను పట్టుకున్నారు, నిందితులను పట్టుకున్న పై పోలీసు సిబ్బంది అందరిని పి.సాయి చైతన్య ఐపిఎస్,కమీషనర్ అఫ్ పోలీస్,నిజామాబాద్ కమీషనరేట్ అభినంది%శీ%చారు.

# ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ 118 వ జయంతి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం):-నిజామాబాద్ జిల్లా లో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ 118 వ జయంతి ఘనంగా నిర్వహించారు.



# చిలకనగర్ ఉప్పల్ డివిజన్ లలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 28 (నిజం చెబుతా%శీ%)దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిలకనగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నగర్ కాలనీ ఉప్పల్ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన మండపం ల లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండప నిర్వాహకులు పాల్గొన్నారు

# శరవేగంగా పోచమ్మ కుంట చెరువు కట్ట అభివృద్ధి పనులు

**- రోడ్డు పనులను పర్యవేక్షించిన హెచ్ఎండిఏ అధికారులు**

**- పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేస్తామని హామీ**

**- హెచ్ఎండిఏ,మున్సిపల్ ,ఇరిగేషన్ అధికారులకు తుంగతుర్తి రవి ప్రత్యేక ధన్యవాదాలు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17 డివిజన్,5వ డివిజన్ లకు మధ్య అనుసంధానంగా ఉన్న పోచమ్మ కుంట కట్టపై హెచ్ఎండిఏ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా హెచ్ఎండిఏ అధికారులు, మున్సిపల్ అధికారులతో కలిసి రోడ్డు పనులను పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మేడిపల్లి నుండి పర్వతాపూర్ వెళ్లే ప్రజలకు ముఖ్యంగా 17వ డివిజన్,5వ డివిజన్ వాసులకు అత్యంత సౌకర్యవంతంగా ఉండేందుకు పోచమ్మ కుంట కట్టను అభివృద్ధి చేసి హెచ్ఎండిఏ నిధులతో నూతన సిసి రోడ్డు పనులు దాదాపు పూర్తయ్యాయని హర్షం వ్యక్తం చేస్తూ,రోడ్డు అభివృద్ధిలో ప్రత్యేకంగా సహకరించిన హెచ్ఎండిఏ అధికారులు అప్పారావు ఈ ఈ, వేణుగోపాల్ డి ఈ, రమేష్ ఏఈ,కాంట్రాక్టర్ సూపర్వైజర్ బాలకృష్ణ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులైన ఏఈ, ఈడీ, కమిషనర్ అలాగే ఇరిగేషన్ అధికారులైన ఏఈ, ఈడీ, ఈ ఈ, తదితరులకు తుంగతుర్తి రవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హెచ్ఎండిఏ ఈ ఈ అప్పారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అభివృద్ధి పనులను పర్యవేక్షించిన హెచ్ఎండిఏ ఈ ఈ అప్పారావు మాట్లాడుతూ పోచమ్మ కుంట చెరువు కట్ట అభివృద్ధిలో భాగంగా వేస్తున్న సిసి రోడ్డు పనులు దాదాపు పూర్తయ్యాయని,అదేవిధంగా పీర్జాగూడ కార్పొరేషన్ పరిధిలోని పెండింగ్లో ఉన్న పనులను కూడా త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వాలు మారిన గ్రామంలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం ):-నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం మెంట్రాజ్ పల్లి గ్రామం లో వెస్లీ నగర్ తండా కలిపి రోడ్డు మార్గం డాంబర్ రోడ్ నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ రోడ్డు లేకపోవడం వల్ల విద్యార్థులకు,ప్రజలకు, నిత్యాసర సరుకుల రవాణాకు,రేషన్ బియ్యం తీసుకుపోవడానికి ప్రజలకు,అలాగే రైతులు వడ్ల రవాణా తీసుకుపోవడానికి సరైన మార్గం లేక.అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.అలాగే 20 సంవత్సరాలుగా మెంట్రాజ్ పల్లి,వెస్లీ నగర్ తండా తారరోడ్డు లేకపోవడం వల్ల వర్షాకాలం ఓ దేవుడా అనే పరిస్థితి?అసలు వెహికల్స్ ప్రయాణించడానికి రోడ్ అంతా అస్తవ్యస్తంగా మారడం వల్ల నడవడానికి ఇబ్బందులు ఉన్నవి,వాహనాలు ప్రయాణించడానికి రోడ్డు బాగా లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు.వెంటనే తక్షణమే అధికారులు సమస్యను గుర్తించి వెంటనే రోడ్డు వేయాలని చేయగలరని గ్రామస్తులు కోరుతున్నారు.అలాగే నేషనల్ హైవే ప్రక్కన ఉన్న సర్వీస్ రోడ్డు కూడా లేక పోవడం వల్ల వర్షాకాలం చాలా ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు.వర్షాలకు గుర్రై రోడ్ అంతా వాటర్ నిల్వ ఉండి బ్రిడ్జి కింది నుంచి వెహికల్స్ పోవడానికి చాలా ఇబ్బందిగా ఉంది.అలాగే ప్రజలు రాంగ్ రూట్లో ప్రయాణించడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు.సరైన రోడ్ మార్గం లేక,సర్వీస్ రోడ్ వేయకపోవడం వల్ల.దీన్ని కూడా పరిష్కరించాలని కోరుకుంటున్నారు.ఇప్పటికైనా అధికారులు సమస్య పట్టించుకోవలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వేపల సింగారం మిట్ట గూడెం మండల ప్రాథమిక పాఠశాల యందు బతుకమ్మ సంబరాలు



హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 28 నిజం చెపుతాం న్యూస్ (రూరల్ హుజూర్నగర్ మండలం రేపల్లె సింగారం గ్రామంలో మిట్టి గూడెం మండల ప్రాథమిక పాఠశాల యందు ఏడవ రోజు బతుకమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది ఏడవ రోజు వేపకాయ బతుకమ్మ ను మహిళా సోదరులు తయారు చేసుకొని మండల ప్రాథమిక పాఠశాల యందు తీసుకుని వచ్చి ఆటపాటలతో నిర్వహించడం జరిగినది తెలంగాణ సంస్కృతి బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో మహిళా సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో బతుకమ్మ ఉత్సవాల్లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మహిళ సోదరులకు పదిమందికి చీరల పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మై హోమ్ సిమెంట్ శ్రీనివాస్ దంపతులు మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి మాజీ ఎంపీటీసీ రెక్కల శంబిరెడ్డి పెద్దారపు భవాని శంకర్ ఉస్తాల సాయి రెడ్డి బత్తుల ఆదినారాయణ సారెడ్డి భాస్కర్ రెడ్డి కర్ణ వెంకట రెడ్డి నాగిరెడ్డి జ్యోజిరెడ్డి నంది రెడ్డి సైదిరెడ్డి సామల హరి లీల బ్రహ్మారెడ్డి గుజ్జుల గోవింద్ రెడ్డి చడ పంగువెంకటేశ్వర్లు రేగళ్ల శ్రీనివాస్ కుందూరు శ్రీనివాస్ రెడ్డి పులివెందుల వీరయ్య గోపిరెడ్డి బ్రహ్మారెడ్డి మోహన్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు బతుకమ్మ ఉత్సవాల మహిళా సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించడం జరిగినది

# సినీ లెజెండ్ పైడి జైరాజ్ 116వ జయంతి ఉత్సవాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం) ఉప్పల్ పంజల జైహింద్ గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన పైడి జయరాజు జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పైడి జయరాజు ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ అనంతరం బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కరీంనగర్ ముద్దు బిడ్డ సినీ లెజెండ్ 100 కు పైగా సినిమాలో హీరో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత జయంతి ఉత్సవాలను పంజాల జైహింద్ గౌడ్ (జై తెలంగాణ ఫిలిం జేఏసీ ) ఆధ్వర్యంలో 16 సంవత్సరాల నుండి పైడి జైరాజ్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్న సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. పంజాల జైహింద్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పైడి జైరాజ్ జయంతి అధికారికంగా నిర్వహించాలి జైరాజ్ విగ్రహం ట్యాంక్ బండ్, ఫిలింనగర్ లో ప్రతిష్టించాలి. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ఒక థియేటర్ నిర్మాణం చేయాలి 50 రూపాయల టికెట్ పెట్టాలి, దీని ద్వారా సినిమా ఇండస్ట్రీని నమ్ముకున్న వారికి సినీ కార్మికులకు జీవన ఉపాధి లభిస్తుంది. తెలంగాణ ఫిలిం ఛాంబర్ ను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాలి. ఈ కార్యక్రమంలో పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ తెలంగాణ సినిమా వేదిక అధ్యక్షుడు ప్రఫుల్ రామ్ రెడ్డి లారా గుజ్జా రమేష్ బీసీ రాష్ట్ర నాయకుడు ఉప్పల్ బిజెపి డివిజన్ అధ్యక్షుడు ఫణిందర్, విట్టల్, మల్లికార్జున్ గౌడ్,గజ్జల సత్యరాజ్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, రమణి, పోచయ్య అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తుల్జా రెడ్డి కోళ్ల ఈశ్వర్ ప్రసాద్ గౌడ్, రోజా, గోపగోని రామ్ గౌడ్, వేణుమాధవ్, నితీష్ బాబు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు దైవభక్తి ని అలవర్చుకోవాలి...సుంకరి జనార్ధన్



నాగారం సెప్టెంబర్ 28. నిజం చెపుతాం... ప్రతి ఒక్కరు దైవ భక్తిని అల్వర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ అన్నారు.శనివారం నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డి పల్లె లో దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. శిలపు లింగమల్లు పుష్ప ధంపతులు దుర్గ మాత కు పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకొని దైవ చింతనని పెంపొందించుకోవాలి అని అన్నారు. దుర్గా దేవి ఆశీస్సులతో మండల ప్రజలు అందరు సుఖ శాంతులతో వర్ధిల్లాలి అని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యలమకంటి సోమయ్య ఎన్ చిత్తలూరు వెంకన్న సోమన్న నాతి శ్రీనివాస్ మాధ స్వామి మల్లేష్ భద్రయ్య అంజయ్య శ్రీను యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన ముఖ్రా బి గ్రామస్తులు


**- స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం దిశగా అడుగులు**

**- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



ఇచ్చొడ సెప్టెంబర్ 28,(నిజం చెపుతాం) ఇచ్చోడ మండలంలోని ముఖ్రా బి గ్రామ పంచాయతీ పరిధిలోని రఘు గూడ, మంకు గూడ గ్రామానికి చెందిన సోంరావ్, పరమేష్, శేఖర్, భీంరావ్, సురేష్, రవి, గంగారాం, జంగు బాపు తో పాటు పలువురు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని తెలుసుకొని వారి వెంటే నడవాలని నిర్ణయించుకున్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ గులాబీ జెండా విషయం దిశగా అడుగులు వేస్తున్నామని కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసే బాధ్యత ప్రజలు తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారుతి, శేఖర్ తదితరులు ఉన్నారు.

# మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనమిచ్చిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ అమ్మవారు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 28 ( నిజంచెపుతాం)ఉప్పల్ హెచ్ యం డీఏ లేఅవుట్ లోని బగాయత్ నందు స్వయంభుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో ఇంచార్జ్ షామీర్పేట రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో దుర్గమ్మ దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నయి, ఆదివారం ఏడవ రోజు సందర్భంగా అమ్మవారు భక్తులకు మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనమిచ్చన అమ్మవారు అమ్మవారి పూజ అనంతరం మహిళా భక్తులు ఘనంగా లలిత పారాయణం కుంకుమార్చనలు చేశారు భక్తులకు ఆలయ పూజారి శిర్వ సుమన్ శర్మ ఆశీర్వాదాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు దేవిలాల్ శర్మ రాకేష్ శర్మ దీరజ్ హర్షం రోహన్ యువ మాణిక్ బద్రి సాయి తేజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ శామీర్పేట వినోద్ రెడ్డి పొట్లూరు ఉపేందర్ బొమ్మల సుధాకర్ మరిపెడగ రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ రెడ్డి గారి సంజీవరెడ్డి చింతల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్ లో లక్కీడ్రా ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ఖరారు



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లాలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల స్థానాల రిజర్వేషన్ల ఖరారుకు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎం.పి.పి., ఎం.పి.టి.సి., సర్పంచ్ స్థానాలకు ఎస్.సి., ఎస్.టి., బి.సి., మహిళా, జనరల్ రిజర్వేషన్లను ఖరారు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పూర్తిస్థాయి పారదర్శకతతో రిజర్వేషన్ ప్రక్రియ జరిపామని తెలిపారు. జిల్లాలోని 18 జెడ్పీటీసీ, ఎం.పి.పి. స్థానాల రిజర్వేషన్లను 2011 జనాభా ప్రాతిపదికన ఎస్.సి., ఎస్.టి. వాటాలను నిర్ణయించగా, బి.సి. రిజర్వేషన్లను రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల ప్రకారం కేటాయించామన్నారు. మొత్తం ప్రక్రియ వీడియో రికార్డింగ్ మధ్యన, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా కొనసాగిందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ లక్కీ డ్రా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిప్యూటీ సీఈవో శంకర్ తదితరులు పాల్గొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో హాజరై రిజర్వేషన్ల ఖరారును పరిశీలించారు.



# నర్సింగ్ రావ్ పల్లి ఊర చెరువు వలుగు కు గండి, కొట్టిన దుండగులు

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ సెప్టెంబర్ 28చెరువుకు గండి పడి భారీగా సాగు నీరు వృథా అవుతున్న ఘటన కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నర్సింగ్ రావ్ పల్లిలో జరిగింది. ఈ యేడు సమృద్ధిగా కురిసిన వర్షాలకు చెరువులు, కుంటలు నిండి జలకలను సంతరించుకున్నాయి. అయితే గ్రామంలోని ఊర చెరువు పూర్తిగా నిండుకోవడంతో చెరువు తీర ప్రాంతాల్లోని పంటలు నీట మునిగాయి. దీంతో చెరువుకు గుర్తుతెలియని దుండగులు గండి కొట్టి నీటిని దిగువకు విడుదల చేశారు.చెరువు నుండి భారీగా నీరు వృథా అవుతుండడంతో యాసంగి సాగు నీళ్ళ పరిస్థితి ఏంటని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా నీటి పారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకొని సాగు నీటి వృథా ను అరికట్టాలని కోరుతున్నారు.

# అమ్మవారికి 56 రకాల బోనాలు సమర్పించిన తర్నం - కె గ్రామస్తులు



నేరడిగొండ సెప్టెంబర్ 28(నిజం చెపుతాం) నేరడిగొండ మండలంలోని తార్న%శీ%- కె గ్రామంలో నవరాత్రుల్లో భాగంగా బోనాల పండగ సందర్భంగా దుర్గదేవికి 56 రకాల బోనాలు అమ్మవారికి సమర్పించడం అందరిని ఆకట్టుకుంది నిత్యం భక్తులు ఉపవాసాలు ఉండి నియమ నిష్టలతో అమ్మవారి అరతి కార్యక్రమం లో పాల్గొని నిత్యం పూజలు చేస్తూ అన్నదాన కార్యక్రమం చేస్తారు.ఇందులో చిన్నలు పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం)శనివారం కలెక్టరేట్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు అధికారులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ గొప్పతనాన్ని వివరించారు. భారత స్వాతంత్రం ఉద్యమం, నిజాం వ్యతిరేఖ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందినవాడు కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వృద్ధాప్యంలో కూడా ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన గొప్ప ఉద్యమకారుడు అని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుమారిలో ఘనంగా దుర్గదేవి బోనాల పండగ



నేరడిగొండ సెప్టెంబర్ 28(నిజం చెపుతాం) నేరడిగొండ మండలం లోని కుమారి గ్రామం లో వైభావంగా దుర్గదేవి బోనాల పండగ నిర్వాయించారు పోతారాజుల నూత్యాలతో కనుల విందుగా డ్యాన్స్ లు చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు ఆడబిడ్డలు దుర్గదేవి బోనాలు ఎత్తుకొని నియమ నిష్టలతో ఊరంతా ఉపవాసాలు ఉండి ఊరిలోగాల పోచమ్మ మైసమ్మ హనుమాన్ ఆలయం లో సకల దేవుళ్ళకు బోనాలు సమర్పించారు చిన్న పెద్ద తేడా లేకుండా ఊరంతా కలిసి దుర్గదేవి బోనాల జాతరలో పాల్గొన్నారు ఇందులో దూర్కి రాజు గౌడ్, ప్రభాకర్ గౌడ్, పొట్టవతి శ్రీనివాస్, బ్రమ్మ%శీ% గౌడ్, జి. సంతోష్, కైరంకొండ ఉదయ్ కిరణ్, అలకంటి రమణయ్య,బూరె రవి గౌడ్,బొడ్డు అరుణ్ గౌడ్,ఉట్నూర్ శ్రీనివాస్ గౌడ్, చెమ్మెనా నీలేష్,ఈరన ప్రవీణ్,పోతాగంటి గజ్జన్న, మందుల గంగాధర్, కూన శ్రీధర్, తదితరులు ఉన్నారు

# దుర్గా భవాని అమ్మవారి సన్నిధి వద్ద హెూమం విజయవంతం

**- బిజెపి సీనియర్ నాయకులు సంఘీ స్వామి యాదవ్**
**- ముఖ్యఅతిథి ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్సెప్టెంబర్ 28 (నిజంచెపుతాం)మల్లికార్జున కాలనీ చిలక నగర్ సుఖశాంతులతో ప్రశాంతంగా ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని ఆదివారం అమ్మవారి చండీ హెూమం విజయవంతంగా జరిపించడం జరిగినది చండీ హెూమం ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ రావడం జరిగింది సహకరించిన పూరి అనిల్ కుమార్ సంగి స్వామి యాదవ్ వనమాల కిరణ్ తాటి సంపత్ అరుణ్ కుమార్ శుభం తోమార్ మంగళపల్లి మహేష్ అపని రమేష్ గోవింద్ రెడ్డి తిరుపతి నరసింహ ఆంజనేయులు వెంకన్న పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అలాగే నిన్న అన్నదాన కార్యక్రమం కూడా విజయవంతంగా పూర్తి జరిగినది దానికి సహకరించిన కాలనీవాసులకు మల్లికార్జున్ నగర్ చిల్కానగర్ ప్రజలు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

# ఆయన మన మంత్రిగా ఉండటం మన అదృష్టం

**- పాలేరు నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంగా దూసుకుపోతుంది.**
**-వెన్నేపూసల సీతారాములు**

పాలేరు, నేలకొండపల్లి. సెప్టెంబర్ 28 ( నిజం చెపుతాం న్యూస మ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండ పల్లి మండలం కోనాయి గూడెం గ్రామంలో మన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారంతో తో 15లక్షలు రూపాయలు సీసీ రోడ్లు మంజూరైనవి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం ఆదివారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు చేతులు మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలనలో పాలేరు నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంగా దూసుకుపోతుందని, ఈ నియోజకవర్గానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రావటం మన అందరి అదృష్టమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొడాలి గోవింద రావు, నెల్లూరి భద్రయ్య, మాజీ సర్పంచి మామిడి వేంకన్న, మాజీ ఎంపీటీసీ బొందయ్యా, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు బచ్చలకూర నాగరాజు, కుక్కల హనుమంతరావు, కొత్తపల్లి సుబ్బయ్య, నంబూరి రామారావు, కొనాయిగూడెం మాజీ సర్పంచ్ పెంటమల్ల పుల్లమ్మ, జంగం లక్ష్మీనారాయణ, కరుణా రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పవతి, కొచ్చర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తురక పాపయ్య, ఆనం వెంకటరెడ్డి, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాదులో పవన్ కల్యాణ్ ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. గత కొద్ది రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్న పవన్‌ను ఆయన హైదరాబాద్‌లోని నివాసంలో కలుసుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గత ఐదు రోజులుగా పవన్ కల్యాణ్ వైరల్ జ్వరంతో ఇబ్బంది పడుతున్నారని, ఈ మేరకు ఆయన కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే.

# ఎంబిబిఎస్ సీట్ సాధించిన గార్లపాటి మనిషా

**- స్టెతస్కోప్ వితరణ...**
**- ఇది పాతర్లపాడు గ్రామానికి నిజంగా గర్వకారణం**
**- మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్..**



చింతకాని సెప్టెంబర్ 28 నిజం చెపుతాం మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన గార్లపాటి సైదులు -ఏసు కర్ణ దంపతుల కుమార్తె మనీషా పాతర్లపాడు గ్రామానికి వన్నె తెచ్చారు. నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసి స్టేట్ లెవెల్ లో 3915 ర్యాంకు సాధించి ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్స్ సాధించిన విద్యార్థినికి మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం స్టెతస్కోప్ వితరణ ఇవ్వడం జరిగింది.ఇది గ్రామానికి నిజంగా గర్వకారణం మీ కృషి పట్టుదల ఫలించిందని మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్ హర్షం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు రోజు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కడు పేదరికం అనుభవిస్తున్నవీరికి ఈ విద్య కుసుమం ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదివి పట్టుదలతో సాదించవచ్చు అని నిరూపించింది . ఈ కార్యక్రమంలో స్వేరో మధిర నియోజకవర్గం అధ్యక్షులు శ్యామ్, మధిర నియోజకవర్గం బిఎస్పి పార్టీ నాయకులు దారెల్లి రమేష్, దారెల్లి సురేష్, మాతంగి వెంకయ్య, మాతంగి రాము, మాగి యశ్వంత్, గట్టిగుండె విక్కీ, గ్రామస్తులు వాళ్ల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞానాన్ని తొలగించుకోవడం, అన్యాయంపై పోరాడటమే దైవత్వం

**- మీలోని దేవుడ్ని మేల్కొలపండి**
**- సాటి మనిషికోసం పాటుపడేవాడే దేవుడు**
**- మతోన్మాదం మానవత్వాన్ని మింగేస్తుంది**
**- మనుషుల్ని ద్వేషించే వాళ్ళు దెయ్యాలు**
**- బోనకల్ స్టడీ సర్కిల్ లో పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు**



బోనకల్, సెప్టెంబర్ 28: నిజం చెపుతాం అజ్ఞానాన్ని పారద్రోలి అన్యాయంపై పోరాడటమే దైవత్వం అని ప్రతి మనిషి మనసులో దేవుడున్నాడని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. బోనకల్ సిపిఎం కార్యాలయంలో జరిగిన స్టడీ సర్కిల్ లో ఎవరు దేవుడు అనే అంశంపై మాట్లాడారు. సహాయం చేసిన మనుషులు గురించి చెబుతూ సమయానికి దేవుడిలా వచ్చాడనడం వింటుంటాం అన్నారు. ఆపదలో ఉన్నవారికి సహాయపడే గుణం కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ దేవుడే అన్నారు. ఏ మనిషి అయినా ఎప్పటికైనా ఇతరుల సహాయం లేకుండా జీవించలేరనీ కనుక శ్రమతో వస్తు సంపదను సృష్టించడం, ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేయడం వల్ల ప్రతి మనిషి దేవుడిగా ఎదగొచ్చన్నారు. ఎదుటి మనిషిని ద్వేషించడం, దోచుకోవడం మనిషిలోని దెయ్యం చేసే పని అన్నారు. మనిషిలోని రాక్షసత్వాన్ని, మృగత్వాన్ని, అజ్ఞానాన్ని పారద్రోలాలంటే విజ్ఞానం పెంచడం ద్వారా మాత్రమే సాధ్యం అన్నారు. ఎవరు దేవుడు అని వెతికి మనిషి లోనే దివ్యత్వం ఉందని తేల్చి చెప్పిన స్వామి వివేకానంద మాటలను గుర్తించాలని కోరారు. విగ్రహాలలో దేవుడు లేడన్నారు. విశ్వానికి సృష్టికర్త లేడని ఉంటే ఒక్కరే ఉండాలి కదా? ఇన్ని మతాలు, ఎందరో దేవుళ్ళు ఎలా ఉంటారో తేల్చాలి అన్నారు. దీనిని బట్టే మనుషులే దేవుళ్ళను, మతాలను సృష్టించారని అర్థం అవుతుందని తెలిపారు. అజ్ఞానం నుండి ఆవిర్భవించిన అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు వివిధ రకాలుగా మతం ప్రయత్నం చేసిందన్నారు. ఈ సందర్భంగా పూజారి వర్గం చెప్పిన, చెబుతున్న అసత్యాలు, దోపిడికి సాధనంగా పనికి వచ్చే అంశాలను మనసులో నుంచి తొలగించాలన్నారు. మతాచారాలలో పనికి వచ్చే అంశాలను కొనసాగించడం లేదా ప్రత్యామ్నాయ సంస్కృతిని నిర్మించాలన్నారు. పూజారులకు రోగం వస్తే ఆసుపత్రులకే వెళ్తారని డాక్టర్లే వైద్యులవుతారని అన్నారు. మానవత్వంను మించిన మతం లేదని మతోన్మాదం మానవత్వాన్ని చంపేస్తుందన్నారు. మనిషిని మనిషి సంపూర్ణంగా విశ్వసించే పరిస్థితులు వచ్చినప్పుడు మతం అది సృష్టించిన దేవుళ్ళు అంతర్ధానం అయి మనిషే దేవునిగా అంటే ఉన్నతుడిగా ఎదుగుతాడన్నారు. అలాంటి పరిస్థితులకోసం మనసున్న మనుషులంతా సమైక్యంగా పోరాడాలని కోరారు. సిపిఎం మధిర డివిజన్ నాయకులు బంధం శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన ఈ స్టడీ సర్కిల్ లో సిపిఎం జిల్లా నాయకులు చింతల చెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షులు జొన్నలగడ్డ సునీత, డాక్టర్ కృష్ణవేణి, పి.వి.అప్పారావు, అప్పాచారి, మురళీ, బోయినపల్లి పున్నయ్య, చలమల హరికిషన్ రావు, అజెయ్ కుమార్, కుక్కల కోటేశ్వరరావు, గుగులోతు నరేష్, బోయినపల్లి కొండ, చేపూరి వెంకటేశ్వర్లు, గండు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య నగర్‌లో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

**- కనకదుర్గమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని సుందరయ్య నగర్‌లో కనకదుర్గమ్మ అమ్మవారి ఉత్సవాల సందర్భంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. భక్తుల నిండుకొచ్చిన సమూహం ప్రసాదాన్ని స్వీకరించేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.భక్తులను అలరించిన అన్నదాన ప్రసాదఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో అన్నం, పులిహోర, కూరగాయలు, స్వీట్లు తదితర రుచికరమైన వంటకాలు సమృద్ధిగా వడ్డించారు. సుందరయ్య నగర్ మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాల నుంచి కూడా భక్తులు విచ్చేసి అమ్మవారి ప్రసాదాన్ని రుచిచూసి ఆనందభాష్పాలు పొంగించారు.అన్నదాన వేదిక వద్ద స్వచ్ఛంద సేవకులు (వాలంటీర్లు) ప్రతిఒక్కరికి సద్వినయం తో ఆతిథ్యం ఇచ్చి భక్తులను సంతోషపరిచారు.విశేషంగా సాగిన అమ్మవారి చీరల వేలంప్రసాదం అనంతరం భక్తులు ఆసక్తిగా ఎదురుచూసిన అమ్మవారి చీరల వేలం నిర్వహించారు. ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు అధిక ధరలు పలికి అమ్మవారి చీరలను గౌరవప్రదంగా దక్కించుకున్నారు.వేలంలో భాగంగా కొంతమంది భక్తులు అమ్మవారి పట్ల తమ గాఢమైన భక్తి భావాన్ని వ్యక్తం చేస్తూ సొంతంగా కొనుగోలు చేసిన చీరలను మళ్లీ అమ్మవారికే సమర్పించారు. ఈ క్రమంలో వేదిక అంతా హర్షధ్వానాలతో మార్మోగింది.ఉత్సవ కమిటీ సందేశంకనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ %-% “అమ్మవారి కృపతో ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం, చీరల వేలం విజయవంతంగా నిర్వహించబడుతోంది. భక్తుల సహకారం, విశ్వాసమే మా శక్తి. అమ్మవారి ఆశీస్సులు అందరిపైనా ఎల్లవేళలా ఉండాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అక్కినపల్లి సత్యనారాయణ సుధా వెంకటేశ్వర్లు తాళ్లపల్లి రాహుల్ మేదరమెట్ల యాదగిరి నక్కా సురేష్ లక్ష్మిశెట్టి ప్రసాద్ ఎడారి శీను రామరాజుల నగేష్ ల్యాబ్ వెంకట్ రాజేంద్రప్రసాద్ ధరణి చక్రధర్ చీమల సతీష్ సామా మధుసూదన్ రెడ్డి ధరణి ముక్కెర సత్యనారాయణ కుమార్ బొంకు సంతోష్ గుండ గాని వినయ్ గౌడ్ బుల్లెద్దుల వినయ్ కుమార్ అశోక్ మహేష్ నరసయ్య బత్తుల సాత్విక్ బొలిశెట్టి సాయి నితిన్ మహేష్ రెడీమేడ్ దుర్గ ఇటికల మాధవి సుధా మాధవి శుభావతి దేవి రామ అనిత మంజుల స్వాతి బాబు రవి సాయిధరమ్ తేజ లక్ష్మి అక్షిత రేణుక సూర్య కళా సౌజన్య మునేశ్వరి భవ్య శ్రీ, వరలక్ష్మి సౌజన్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్ఐ పొదిళ్ల వెంకన్న

బోనకల్ సెప్టెంబర్ 28 నిజం చెపుతాం బోనకల్ మండలం రాయన్నపేట గ్రామంలో దసరా సందర్భంగా జరుగుతున్న నవరాత్రుల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారి పూజ కార్యక్రమాలు పాల్గొని,ఆనతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎస్ఐ పొదిళ్ళ వెంకన్న ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొమ్మినేని కొండలు రావు , పరుచూరి కోటేశ్వరరావు, చావా నాగేశ్వరావు, కమిటీ సభ్యులు చింతకాయల సతీష్, మద్రిదు నరేష్, రవి, సురేష్, గోపి చందు, అవినాష్,వీరబాబు, మద్రిదు సతీష్, శంకర్, రాజేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# వినాయక నగర్‌లో కనకదుర్గమ్మ సన్నిధి వద్ద అన్న ప్రసాదం





**- వినాయక నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో**
**- అన్న ప్రసాద దాత చందా సంతోష్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులోని వినాయక నగర్‌లో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కనకదుర్గమ్మ అమ్మవారి సన్నిధి వద్ద ఆదివారం భక్తిశ్రద్ధల నడుమ అన్నదాన ప్రసాదం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానికులు, పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేదమంత్రోచ్చారణల నడుమ మహామంగళహారతి చేశారు. అనంతరం మహిళలు, పురుషులు, చిన్నారులు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి భక్తి ఉత్సాహంతో అమ్మవారి కటాక్షాన్ని పొందారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ "అన్నదానం అనేది మహాదానం. అమ్మవారి సన్నిధిలో అన్నదానం నిర్వహించడం మాకు గౌరవంగా భావిస్తున్నాం. ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నాం" అని తెలిపారు.అన్నప్రసాద దాత చందా సంతోష్ కుమార్ ఈ కార్యక్రమానికి సహకరించగా, భక్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సవం విజయవంతం కావడానికి శ్రమించిన నిర్వాహక కమిటీ సభ్యులకు భక్తులు అభినందనలు తెలిపారు.అలాగే ఆలయ పరిసరాలను దీపాలతో, పూలతో అలంకరించడం ద్వారా వినాయక నగర్ అంతా భక్తి శోభతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో వినాయక నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ నూతన డైరెక్టర్ డా,, ఏనుగు నర్సింహా రెడ్డి నీ కలిసిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం



గరిడేపల్లి సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం) ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ నూతన డైరెక్టర్ డా,, ఏనుగు నర్సింహా రెడ్డి నీ సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం కలిసినారు. అర్హులు అయినా నిరుపేద కళాకారులకు అండగా నిలవాలని కోరారు. సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం అధ్యక్షులు అమరవరపు సతీష్ అన్నారు. అలాగే కళాకారులూ అందరికి రాష్ట్ర ప్రభుత్వ కళాకారులుగా గుర్తింపు కార్డులు అందజేసి. వయసు పైబడిన వారికీ పింఛన్ ఇవ్వాలని డైరెక్టర్ కీ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లలో బృందం వారికి అవకాశం కల్పించాలని అన్నారు. కళాకారులకు మ్యూజిక్ పరికరాలతో పాటు డ్రెస్ కోడ్ అందజేయాలనీ అన్నారు. అలాగే కళాకారుల అందరికి కళాకారుల భృతి కింద నెలకి 10వేల కనీస వేతనం ఇవ్వాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కల్పనా, నాగమణి, స్వరూప, చంద్రకళ, రాణి, అనురాధ, నాగమణి, వీరబాబు, శోభన్, సంధ్య, భువనేశ్వరి, సునీత, మరియమ్మ, శారదా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమం



గరిడేపల్లి సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండల కేంద్రంలో 1994వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం తిరిగి పునఃప్రతిష్ట చేయుట కొరకు భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమం జై భీమ్ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆదివారం రోజు జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న, షెడ్యూలు కులాల సంక్షేమ అధ్యక్షులు పిట్ట బాబు, గరిడేపల్లి మాజీ సర్పంచ్ సీతారాం రెడ్డి, మాజీ ఎంపీపీ సోమమ్మ శ్రీనివాస్, బీసీ సంఘాల రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ నాయుడు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి షేక్ యాకోబు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూరి ప్రసాద్ మొదలైన వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు అని కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా ఆయన రాజ్యాంగాన్ని రచించాడని, అందరు కలిసి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని, విగ్రహ ఏర్పాటుకి మనమందరం కలిసికట్టుగా ఏర్పాటు చేసుకుందామని అన్నారు. కార్యక్రమంలో మత పెద్దలు రెంటలసతీష్, మత్రి అబ్రహం పోస్ట మస్, షేక్ సద్దాం హుస్సేన్, గౌరవ అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షులు పిట్ట సైదులు, లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు జలకర రామస్వామి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు రాపోలు నవీన్, నేరేడుచర్ల ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజమూరి మల్లయ్య, కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకపోతుల చంద్రయ్య, టిడిపి మండల అధ్యక్షులు కీసరి నాగయ్య, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల రవి, శంబిరెడ్డి, ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షులు పిట్ట గణేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు నన్నెపంగ సైదులు, మాజీ ఎంపీటీసీ నకిరేకంటి సువార్త సైదులు, మండల ఎమ్మార్పీఎస్ కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న, మాజీ వార్డ్ మెంబర్ పిట్ట నరసయ్య, ఎమ్మార్పీఎస్ అబ్బిరెడ్డి గూడెం గ్రామ అధ్యక్షుడు రేపూరి సాయి కిరణ్, చిలక సైదా బాబు, రాము, పంచాయతీ కార్యదర్శులు మచ్చ నరసింహా, కొత్తపల్లి నాగరాజు, పిట్ట బిక్షం, కొత్తపల్లి పెద్ద ముత్తయ్య, పిట్ట సోములు, పిట్ట కాశయ్య, పిట్ట శ్రీను, మైసయ్య, శంకర్, నాగరాజు, కాశయ్య, వెంకటయ్య, మచ్చ పాపులు, గురవయ్య, రెడపంగు సైదులు, మాతంగి రమేష్, కొత్తపల్లి వెంకన్న, పిట్ట మరియమ్మ, సుతారి మేస్త్రి దశరథ్, మాతంగి రాములు, జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి, పిట్ట రాజు, పిట్ట నాగరాజ్, బచ్చలకూరి నాగార్జున, అలంపల్లి శేఖర్, మచ్చ విష్ణు, కొత్తపల్లి మైసయ్య, కొత్తపల్లి పవన్, అలాగే యూత్ సభ్యులు పిట్ట అశోక్, నందిపాటి రవి, రవీందర్, మచ్చ హుస్సేన్, మాతంగి దావీదు, మచ్చ ఆదాం, మచ్చ గురేష్, పిట్ట వెంకటేష్, అలంపల్లి రాము, బచ్చలకూరి రాంబాబు, చందాల సైదులు, మచ్చ గౌతం, ఉడుముల నవీన్, పిట్టరేమంత్, మాచర్ల నాగార్జున, యాసారపు పున్నయ్య, ఆంజనేయ చారి, నల్లగొండ సాంబయ్య, శివ, మచ్చ రాంబాబు, కాశి, గణేష్, నరసింహ, సైదులు, మొదలైన వారు పాల్గొన్నారు.

# బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతీక

**- టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి.**



కోదాడ, సెప్టెంబర్ 28 ( నిజం చెపుతాం)బతుకమ్మ ఆటపాట తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. పట్టణ పరిధిలోని గోపిరెడ్డి నగర్ లో జరిగిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి మొదటి ప్రాధాన్యతగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం ఆనందదాయకం అన్నారు. ప్రతి మహిళ బతుకమ్మ స్ఫూర్తితో తమ లక్ష్యాలను చేరుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని కోరారు. తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, న్యాయవాది కొండల్ రెడ్డి, వీరారెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర్లు వెంకటరెడ్డి, రామారావు, సాయి కృష్ణమాచారి, రవీందర్ రెడ్డి మహేష్వర్ రెడ్డి, చింతకుంట్ల మంగమణి, బెంగళూరు హైకోర్టు అడ్వకేట్ పద్మ, లలితా దేవి, లింగమ్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా మణుగూరులో ఉచిత టీకా శిబిరం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రాథమిక పశువైద్యశాలలో ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య మరియు ముఖ్య అతిథి పరిశ్రమల శాఖ అధికారి డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సత్యప్రసాద్, డాక్టర్ బాలకృష్ణ జవాన్ (ప్రాథమిక పశువైద్యశాల సారపాక), డాక్టర్ సరస్వతి (ప్రాథమిక పశు వైద్య కేంద్రం మణుగూరు), లైవ్ స్టాక్ అసిస్టెంట్ ప్రతాప్, వెటర్నరీ అసిస్టెంట్ బి. వెంకటేశ్వర్లు, సిబ్బంది సత్యనారాయణ, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 82 పెంపుడు కుక్కలకు, 3 పిల్లులకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేశారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా రేబిస్ వ్యాధి తీవ్రతను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే వ్యాధి వ్యాప్తి విధానం, వ్యాధి సోకిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక ప్రజలకు రేబిస్ నివారణపై సమాచారం చేరవేయడమే కాకుండా, పెంపుడు జంతువుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు ఈ వ్యాధి పట్ల పూర్తి అవగాహనతో ఉండి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది ప్రతాప్ భద్రం తదితరులు పాల్గొన్నారు.



# కొండాపూర్‌లో యుతి క్లినిక్ ప్రారంభం

**- ముఖ్య అతిథిలుగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,**
**- ఎంపీ కొండావిశ్వేశ్వర్ రెడ్డి**
**- మాజీ ఎంపీ సి. సురేష్ రెడ్డి**





శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – హైదరాబాద్ 28 సెప్టెంబర్ 2025: ప్రజలకు ఆధునిక, నాణ్యమైన ఆరోగ్యసేవలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో కొండాపూర్‌లోని బొటానికల్ గార్డెన్స్ సమీపంలో యుతి క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర బొగ్గు %ఉ% గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ సి. సురేష్ రెడ్డిలు హాజరయ్యారు. యుతి క్లినిక్స్‌ను ప్రముఖ వైద్యులు కన్సల్టెంట్ డెర్మటాలజిస్ట్ డా. ద్రోణంరాజు విభు, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ హెచ్. పుష్పక్ రెడ్డి చాద, కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్, సెక్సాలజిస్ట్ డా. కంభంపాటి శ్రీనివాస్, కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డా. కృష్ణ సంయుక్తంగా స్థాపించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ "ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండడం అత్యంత అవసరం. ఆధునిక సౌకర్యాలతో యుతి క్లినిక్స్‌ను ప్రారంభించడం గర్వించదగిన విషయం. బిజీ జీవితంలో సమయం దొరకని వారికి, సమగ్ర పరీక్షలు అవసరమైన వారికి ఈ క్లినిక్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఆరోగ్య సదుపాయాలు సమాజంలో ప్రతి ఒక్కరికి చేరే విధంగా ఇలాంటి ప్రయత్నాలు మరింతగా జరగాలి" అని అన్నారు.తరువాత ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "హైదరాబాద్‌లో పెరుగుతున్న ఆరోగ్య అవసరాలకు తగిన విధంగా యుతి క్లినిక్స్ సమగ్ర వైద్య సేవలను అందించడం సంతోషకరం. ఆధునిక పరికరాలు, నిపుణులైన వైద్యుల సేవలు ఒకేచోట అందుబాటులో ఉండటం రోగులకు ఆశాజనకంగా ఉంటుంది" అని పేర్కొన్నారు. మాజీ ఎంపీ సురేష్ రెడ్డి మాట్లాడుతూ "వైద్య సేవలు కేవలం ఇక్కడే కాకుండా నగరమంతా చేరేలా యుతి క్లినిక్స్ విస్తరించాలని ఆశిస్తున్నాను" అన్నారు. క్లినిక్ ఫౌండర్స్ మాట్లాడుతూ "యుతి క్లినిక్స్‌లో ప్రజలకు అత్యాధునిక వైద్య సౌకర్యాలు, నిపుణులైన వైద్యుల బృందం, ఆరోగ్య పరీక్షలు, ప్రత్యేక విభాగాల చికిత్సలు అన్నీ ఒకే చోట లభిస్తాయి. మా ప్రధాన లక్ష్యం ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, సమయానుకూల చికిత్స. రాబోయే రోజుల్లో మరిన్ని కేంద్రాల ద్వారా సేవలను విస్తరించేందుకు కృషి చేస్తాము" అని తెలిపారు.

# ఓనమ్ ఉత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.




శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – బీహెచ్ఈఎల్ లోని అన్నపూర్ణ ఆడిటోరియం వేదికగా ఓనమ్ పండుగను పురస్కరించుకుని నాయిర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓనమ్ ఉత్సవంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం పాతాళ లోకం నుంచి తన ప్రజలను సందర్శించడానికి వచ్చే పురాణ చక్రవర్తి మహాబలికి స్వాగతం పలుకుతూ... వేడుకలు నిర్వహిస్తారని అన్నారు. ఈ పండుగ కేరళ ప్రజల సంస్కృతి, ఐక్యత, దయ, కృతజ్ఞత వంటి విలువలను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఓనమ్ పండుగలో ప్రధానమైన చివరి రోజు తిరువోణం నాడు కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఓనసాద్య విందులో పాల్గొంటారని, ఈ పండుగ కేరళ సంస్కృతికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, యువ నాయకులు పృథ్వీ రాజ్, నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మెన్ శివ శంకరన్, ప్రెసిడెంట్ మధుసూదన్, జనరల్ సెక్రటరీ వినోద్ కుమార్, నాయర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ కి మద్దతుగా మారబోయిన రవి యాదవ్.







శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లిలోవిచ్ సి యూ డిపో ఎదురుగా ఉన్న ఆటో యూనియన్ కార్మికులు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తూ మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ లోని ఆటోలన్నిటికీ దసరా పండుగ పోస్టర్ ను మారబోయిన రవి యాదవ్ చేతుల మీదుగా అతికించి దసరా పండగ పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఆటో కార్మికులకు పథకాలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా ఆటో కార్మికులను మోసం చేస్తుంది, కావున ఆటో కార్మికులందరికీ న్యాయం చేయడానికి, వారి యొక్క కష్టసుఖాలను బిఆర్ఎస్ నాయకత్వం ముందుండి చూస్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ లీడర్ వేముల మారన్న, పరశురాముడు యాదవ్, సజ్జాభాయ్, సైదులు, ఎల్ల స్వామి, శామప్ప, కే.ఎన్.రాములు, ప్రభాకర్ గౌడ్, గద్దం శ్రీనివాస్, శంకర్, కొండకల్ శ్రీనివాస్, మల్లేష్ ముదిరాజ్, స్వామినాథ్, వెంకట్ రెడ్డి, నవీన్ గౌడ్, గంగాధర్ గౌడ్, మున్నా, సురేష్ యాదవ్, సతి గౌడ్, శ్రీకాంత్ యాదవ్, స్వామి ముదిరాజ్, వద్దే శ్రీనివాస్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీశైలం యాదవ్, ప్రేమ్ రాజు, వెంకట్ యాదవ్, బాలరాజ్, శ్రీకాంత్ రెడ్డి, ఆటో యూనియన్ కార్మికులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలపై రెడ్డి జాగృతి సంస్థ కుట్ర.

**- షాద్ నగర్ లో బీసీ జేఏసీ నేతల నిరసన.**



షాద్ నగర్ సెప్టెంబర్ 28( నిజం చెపుతాం)బీసీ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నంబర్ 9 ను ప్రభుత్వం తీసుకొస్తే దాన్ని వ్యతిరేకిస్తూ రెడ్డి జాగృతి సంస్థ హై కోర్టులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తగ్గించాలని వేసిన పిటిషన్ ను వెనక్కి తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీసీ జేఏసీ బహుజన నేతలు ప్లకార్డులు చేతపట్టుకొని రెడ్డి జాగృతి సంస్థ కు వ్యతిరేకంగా నినాదాలు ఈ సందర్భంగా బీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ (ఉద్యమ్మని) కోట పది శాతం విద్య ఉద్యోగాల్లో పెంచినప్పుడు దానిని బీసీలు ఎప్పుడూ కూడా వ్యతిరేకించలేదు కానీ కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయంపై రెడ్డి జాగృతి సంస్థ కోర్టుకు వెళ్లడంలో అంతర్యం ఏమిటో తెలపాలని అన్నారు వెంటనే ఆ పిటిషన్ ను వెనక్కి తీసుకోవాలని కోరారు అదేవిధంగా బీసీలకు విద్య ఉద్యోగాల్లో రాజకీయాలలో కూడా 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు సమాజంలో రెండు వర్గాల మధ్య అలజడి సృష్టించే విధంగా పూనుకుంటున్న రెడ్డి జాగృతి సంస్థ ను పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ బహుజన నేతలు టీజీ.శ్రీనివాస్ రవీంద్రనాథ్ అర్జునప్ప నర్సింలు గౌడ్ కరుణాకర్ చంద్రశేఖరప్ప వెంకటేష్ శంకర్ శ్రీను నర్సింలు నరేష్ రామలింగం శేఖర్ గౌడ్ వలిగ కృష్ణ బిజిలి సత్యం తదితరులు పాల్గొన్నారు

# బతుకమ్మ ఘాటును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

### - న్యాయం చేయాలంటు గ్రామస్తుల ఆందోళన...

మాడ్గుల సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని అవురుపల్లి గ్రామంలో బతుకమ్మ ఘాటును తన స్థలమే అంటూ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదివారం గ్రామస్తులు ఆందోళనకు దిగి రోడ్డుపై బైఠాయించడంతో వాహనాల రాకపోకలకు గంటల తరబడి అంతరాయం ఏర్పడింది.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దౌర్జన్యాలకు దిగుతున్నాడని అన్నారు.ఆదివారం ఉదయం బతుకమ్మ ఘాట్ లోని మర్రిచెట్టును తొలగించడంతో పాటు ఆ స్థలంలో గత కొన్ని సంవత్సరాల క్రితం కూర్చోవడానికి ఏర్పాటుచేసిన దిమ్మెను ధ్వంసం చేశాడని తెలిపారు.గతంలో ఈ స్థల వివాదంలో గొడవలు జరిగి కేసులు నమోదయై కోర్టు పరిధిలో ఉండగా మల్లి ఈ గొడవకు



తెర లేపాడని పండగ పూట గొడవలు చేస్తున్న ఆ వ్యక్తిపై చట్టారుత్య చర్య తీసుకొని బతుకమ్మ ఘాట్ ను పరిరక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మున్నూరు కాపులకే అవకాశం ఇవ్వాలి : తెలంగాణ మున్నూరు కాపు సంఘం.

సోమాజిగూడ, సెప్టెంబర్ 28, (నిజం చెప్తాం): రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మున్నూరు కాపు సమాజానికి కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలు తప్పనిసరిగా టికెట్లు కేటాయించాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం, రాష్ట్ర కాపు జెఎసి లు డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్, కాపు జెఎసి అద్యక్షుడు చందు జనార్ధన్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ప్రతీ క్యాబినెట్ లో మున్నూరు కాపు మంత్రి ఒక్కరైనా ఉండేవారని, ఈ ప్రభుత్వంలో అది కొరవడిందని,కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపులను దూరం చేసుకోలేదని చెప్పడానికి కనీసం జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఐనా మున్నూరు కాపు కులస్తుడికే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కి అవకాశం ఇవ్వాలని మున్నూరు కాపు నాయకులు కోరారు. ఆయన హైదరాబాదును మేయర్గా అందంగా తీర్చిదిద్దారని, పార్టీ తరపున టికెట్ కేటాయించాల్సిన అవసరం ఉందని తెలిపారు.అదేవిధంగా రాష్ట్రంలో మున్నూరు కాపులకు మంత్రివర్గంలో ఎప్పటికీ ప్రాతినిధ్యం లభించినా, ప్రస్తుత కేబినెట్లో ఆ వర్గానికి స్థానం లేకపోవడం అన్యాయం అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక



న్యాయం కోసం కృషి చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు న్యాయం చేస్తానని స్పష్టంగా చెబుతున్న నేపథ్యంలో, రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపులకు కూడా కాంగ్రెస్ పార్టీ సముచిత న్యాయం చెయ్యాలని వారు డిమాండ్ చేశారు.ఇక బీజేపీలో గతం నుండి మున్నూరు కాపులకు ప్రాధాన్యత తగ్గించారని, రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆ లోటును పూడ్చేందుకు తప్పనిసరిగా టికెట్ కేటాయించాలని ఈ సందర్భంగా మున్నూరు కాపుల నాయకులు, కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీతో పాటు బీజేపీ నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో మాలి కరుణాకర్ పటేల్,కోట్ల వినోద్,పెరుక రమేష్, ఆకుల నర్సింగరావు, చీకోటి కవిత తదితరులు పాల్గొన్నారు.

# మా బ్రతుకులు మారేదేన్నడు...

### - చిన్నపాటి వర్షానికి రోడ్డు బురుదమయం

చందుర్తి సెప్టెంబర్ 28(నిజం న్యూస్):చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో 10 వ వార్డు బేడబుడగ జంగాల కాలనీలో గతకొద్ది సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రెక్కలు ముక్కలు చేసుకుని బతుకులు కోనసాగిస్తున్న మాకు సరైన సౌకర్యాలు లేక అకాల వర్షాలతో చిత్తడైన రోడ్లు పారిశుద్ధ్య లోపం, అకాల మరణాలు ఇలాంటి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాము. ఎన్ని ప్రభుత్వాలు మారినా మా బతుకులు మారేది ఎప్పుడు అని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు మా భాదలు వినండి అని స్వచ్ఛందంగా వారి గోడును సోషల్ మీడియాలో వెల్లడించారు.



# కార్యకర్తల వెన్నంటి నిలబడతాం -ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా వదిలే ప్రసక్తే లేదు

### - కార్యకర్తలకు బలభద్రపురం వైస్సార్సీపీ నాయకులు హామీ

నిజం చెపుతాం న్యూస్: బిక్కవోలు ప్రతినిధి, సెప్టెంబర్ 28తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి నియోజకవర్గం, బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో వై ఎస్ ఆర్ సి పి పార్టీ గ్రామ అధ్యక్షులు కొవ్వూరి వెంకటరామారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం చెమటోడ్చిన ప్రతి కార్యకర్త వెనుక మేముంటాం.ఎవరికైనా కష్టం వచ్చినా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని కాపాడుకుంటాం,వారికి అండగా నిలబడి, భరోసా కల్పించడం మా బాధ్యతని తెలిపారు,ఎన్నికలలో గెలుపు,ఓటములు సహజం,వైఎస్సార్సీపీ ఉనికి ఎక్కడా తగ్గలేదని తెలియజేశారు.మా నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ,స్థానిక మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ప్రజల కోసం చేసిన మంచి ఎన్నటికీ మాయమయ్యేదికాదని.అది ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతుందని,కొంతమంది వ్యక్తిగత కారణాలతో పార్టీకి దూరంగా ఉన్నా,పార్టీని నిజంగా ప్రేమించే, కష్టపడే నాయకులు, కార్యకర్తలు మాత్రం నిబద్ధతతో మా వెంటనే ఉన్నారని,ప్రతి కార్యక్రమంలోనూ వారు ముందుండి పాల్గొంటున్నారన్నారు.మా గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు గానీ





కార్యకర్తలు గానీ చీకటి రాజకీయాలు చేసే అవసరం లేదు,రాదని రాబోయే స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు ఎలా ఉన్నా, వైయస్సార్సీపి పార్టీ తరపున అభ్యర్థులు పోటీలో ఉంటారని కార్యకర్తల శక్తితో మళ్లీ గెలుపు సాధిస్తామని ప్రకటించారు.

# అనపర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరబాబు ని అభినందించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు ) చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. సెప్టెంబర్ 28..నిజం చెపుతాం న్యూస్..బిక్కవోలు మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు ఇందల వీరబాబు అనపర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వీరబాబును అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదివారం ఆత్మీయంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.... నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఇందల వీరబాబును అనపర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియమించడం జరిగిందన్నారు. అనపర్తి నియోజకవర్గం జనసేన సమన్వయకర్త రావాడ నాగు మాట్లాడుతూ.... మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా వీరబాబు నియామకం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ... అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఇతర కూటమి నాయకుల ప్రోత్సాహంతో తనకు ఈ అవకాశం దక్కిందన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరబాబును ఆయన స్వగ్రామమైన ఆరికరేవులతో పాటు మెళ్ళూరు గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు అభినందించారు.



# బీసీసీఐ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కమిటీ సభ్యులుగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు

కాకినాడ,సెప్టెంబర్ 28 (నిజం ప్రతినిధి): ఆదివారం జరిగిన బీసీసీఐ 94వ వార్షిక సాధారణ సమావేశం (ఏజీఎం) లో ఆంధ్రప్రదేశ్ నుండి గౌరవ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఫెసిలిటీస్ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు.



ఈ కమిటీ దేశవ్యాప్తంగా క్రికెట్ మౌలిక వసతుల రూపకల్పన, అభివృద్ధి, పర్యవేక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది. స్టేడియంల నిర్మాణం, ఆధునికీకరణ, శిక్షణా కేంద్రాల ఏర్పాటు, పిచ్‌లు మరియు మైదానాల నాణ్యత, నిధుల కేటాయింపు, ప్రాజెక్టుల పర్యవేక్షణ, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాల సాధన వంటి బాధ్యతలు ఈ కమిటీ పరిధిలోకి వస్తాయి.ఆంధ్రప్రదేశ్ నుండి ఇలాంటి ప్రతిష్ఠాత్మక కమిటీలో సభ్యునిగా ఎన్నిక కావడం రాష్ట్ర ప్రజలకు గర్వకారణంగా మారింది. అభిమానులు, క్రీడాభిమానులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఈ నియామకం వల్ల రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు కలిగే అవకాశం ఉంది. కొత్త స్టేడియంల నిర్మాణం, ఉన్న మైదానాల ఆధునికీకరణ, శిక్షణా సదుపాయాల ఏర్పాటు, అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఆతిథ్యమివ్వగల వేదికల అభివృద్ధి వంటి అవకాశాలు ఆంధ్రప్రదేశ్‌లో మరింతగా పెరగనున్నాయి.విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, యువనేత నారా లోకేష్ ప్రోత్సాహంతో పాటు, ప్రధానమంత్రి, ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో వేగంగా పురోగతి సాధిస్తోంది. ఈ సందర్భంలో సతీష్ బాబు బీసీసీఐ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కమిటీలో సభ్యత్వం పొందడం రాష్ట్ర ప్రతిష్ఠను పెంచడమే కాకుండా, క్రీడా రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త అవకాశాలను తెరుస్తుందని విశ్వసించవచ్చు.

# జానపద కళలు సృజనాత్మక అకాడమీ చైర్మన్. డా. వంపూరి గంగులయ్య కు జీకే వీధి జనసేన నాయకుల ఘన సన్మానం

### - అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ గొర్లె గొర్లే వీర వెంకట్

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా సెప్టెంబర్ 28

గూడెం కొత్త వీధి, సెప్టెంబర్ 28:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళలు సృజనాత్మక అకాడమీ చైర్మన్ డాక్టర్. వంపూరి గంగులయ్య పదవి బాధ్యతలు స్వీకరించి పాడేరు విచ్చేసిన సందర్భంగా గూడెం కొత్త వీధి జనసేన పార్టీ నాయకులు జనసేన పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గొర్లె వీర వెంకట్ సారథ్యంలో జనసేన పార్టీ నాయకులు ఆదివారం ఘన సన్మానం నిర్వహించారు. పాడేరులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగులయ్యకు పూలమాలలు, దుస్సాలులతో సత్కారం నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ అరకు పార్లమెంటు ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గొర్లె వీర వెంకట్ మాట్లాడుతూ డాక్టర్ వంపూరి గంగులయ్య సారాధ్యంలో "అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గంలో ప్రారంభం నుంచీ జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేశారని, పంచాయతీ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ కార్యకలాపాలను ముందుకు తీసుకు వెళ్తున్నారని" ఆయన మార్గదర్శకం తో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.డాక్టర్ వంపూరి గంగులయ్య జానపద కళలకు చేసిన సేవలను గుర్తించి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జానపద కళలు సృజనాత్మక అకాడమీ చైర్మన్ పదవిని అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.గిరిజన ప్రాంతాల్లోని సంప్రదాయాలు, సంస్కృతి, జానపద కళలను పరిరక్షిస్తూ, భవిష్యత్ తరాలకు అందించడంలో డాక్టర్ వంపూరు గంగులయ్య పాత్ర ముఖ్యమైందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జీకే వీధి ప్రధాన కార్యదర్శి పొత్తురు విష్ణు మూర్తి, జర్రెల పంచాయతీ జనసేన అధ్యక్షులు చిక్కుడు అశోక్, ఈశ్వరరావు, పరమేష్, రఘువంశి, శ్రీను,గబులంగి గణేష్, సత్తిబాబు, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# హెచ్.ఎమ్.ఎస్ కార్మికుల కుటుంబాల్లో సంతోషం నింపిన దసరా బోనస్

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) సెప్టెంబర్ 28:- హెచ్.ఎమ్.ఎస్ ఆధ్వర్యంలో దసరా బోనస్ పంపిణీ కార్యక్రమం మత్స్యకార కుటుంబాల్లో ఆనందాన్ని నింపగా, సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు దీన్ని ప్రారంభించి మత్స్యకార సంక్షేమానికి కట్టుబాటును స్పష్టం చేస్తూ సమస్యల పరిష్కారానికి, పథకాల అందుబాటుకు, సహాయక చర్యలకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇస్తూ కుటుంబాలకు అందిన బోనస్ సొమ్ము సద్వినియోగమై పండుగ ఆనందం రెట్టింపు కావాలని ఆకాంక్షించగా, హెచ్.ఎమ్.ఎస్ అధ్యక్షుడు పినపోతు రాంబాబు, సెక్రటరీ జీవరత్నం, ట్రెజరర్ మల్లాడి గంగాధర్ ముందడుగుతో సంక్రాంతితో పాటు దసరా పండుగ సందర్భానికీ బోనస్ అందించడం విశేషంగా నిలిచి మత్స్యకార సంఘాల ఐక్యతను ప్రతిబింబించగా, కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే జగన్నాధపురం వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని భక్తి వాతావరణంలో పాదయాత్రగా కార్యాలయానికి చేరుకోగా, భాణాసంచా కాల్పుల నడుమ ఘన స్వాగతం లభించింది, ఈ సందర్భంగా దేవస్థాన పాలక మండలి చైర్మన్ మల్లాడి ఏడుకొండలు, సభ్యులు చొక్కా లత, సంగాని సత్యం, 17వ వార్డు ఇన్‌ఛార్జ్ చొక్కా గిరి, చింతపల్లి తాతరావు, కొనాడ ప్రకాష్, 14వ వార్డు దుర్గ తదితరులు పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత



ఉత్సాహభరితంగా మార్చగా, ఈ దసరా బోనస్ పంపిణీ కేవలం ఆర్థిక తోడ్పాటే కాక మత్స్యకార సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతను ప్రతిబింబించి భవిష్యత్తులో మత్స్య వృత్తి అభ్యున్నతికి కొత్త తలుపులు తెరుస్తుందనే నమ్మకం వ్యక్తమైంది.

# బహిరంగ విచారణ కు రాలేని హెచ్ ఎం ఎస్ నాయకులు..

రామగుండం సెప్టెంబర్ 28, (నిజం న్యూస్) సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు,మడ్డి ఎల్లా గౌడ్ లు.సింగరేణి లో గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి)2025 సెప్టెంబర్ 25న డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందంపై అవగాహన లేకుండా, బాధ్యతారాహిత్యంగా సోషల్ మీడియాలో అవాకులు చవాకులు పేలిన హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ ను బహిరంగ చర్చకు గోదావరిఖని ప్రెస్ క్లబ్ కు రావాలని చెప్పినప్పటికీ రాకుండా తోక ముడిచాడని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి)ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి రావు, మడ్డి ఎల్లా గౌడ్ లు మండి పడ్డారు.ఆదివారం ఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో..2009 నవంబర్ 20 న మరియు 2025 సెప్టెంబర్ 25 న జరిగిన ఒప్పంద పత్రాలను వారు తీసుకొని హాజరై మాట్లాడుతూ...గని ప్రమాదంలో మరణించిన కార్మికుల వారసులకు సూటబుల్ జాబు విషయంలో గతంలో ఉన్న అర్హతలకు అదనంగా డిగ్రీ,పీజీ చేసిన వారికి కూడా..వర్తింపజేయాలని 2025 సెప్టెంబర్ 25న డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో.. ఎఐటియుసి ఒప్పందం చేసుకుంటే,దాన్ని వక్రీకరిస్తూ హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ ఎఐటియుసి పై బురద జల్లే విధంగా కార్మిక వర్గాన్ని తప్పుదోవ పట్టిస్తూ, సోషల్ మీడియాలో చేస్తున్న అసత్య ప్రచారాన్ని వారు తీవ్రంగా ఖండించారు.కార్మిక సంక్షేమం కోసం,వారి హక్కుల పరిరక్షణ కోసం పాటుపడేది కేవలం ఎఐటియుసి మాత్రమేనని కార్మిక వర్గం గ్రహించాలని వారు పేర్కొన్నారు.హెచ్ ఎం ఎస్ లో నాడు పని చేసిన,నీ తోటి సహచరులైన మేరుగు



రాజయ్య,నారాయణ రెడ్డి, యాదగిరి సత్తయ్య, దశరథం గౌడ్,వీరాస్వామి తదితరులు నీ నియంతృత్వ పోకడలు భరించలేక నేడు ఎక్కడ ఉన్నారో రియాజ్ ఆత్మ విమర్శ చేసుకోవాలని వారు పేర్కొన్నారు.నీ యూనియన్ లో పని చేసిన నాయకులను ట్రాన్స్ఫర్లు చేస్తే, చార్జిషీట్ లు ఇస్తే కాపాడుకోలేని నువ్వు, వంద ఏండ్ల చరిత్ర కలిగిన ఏఐటియుసి ని విమర్శించడమంటె ఆకాశం పై ఉమ్మివేసినట్లేనని వారు ఎద్దేవా చేశారు.వై.లెనిన్,కండె కీర్తి శేఖర్, పొన్నం రంజిత్, మోటపలుకుల మహేందర్, వెంకటస్వామి,పూరెల్ల శ్రీనివాస్,అగ్గు శ్రీనివాస్, వి.గట్టయ్య,పొనగంటి రాజయ్య,వెంకటేష్,సాదరి రమేశ్, కుమారస్వామి,అనిల్, దాముక శ్రీనివాస్, వీరస్వామి,బండారి మల్లేష్,పోషం,దుగ్యాల తిరుపతి రావు,బండారి క్రాంతి,అమరగొండ పోషం, కె.సంపత్,కె.మల్లేశ్, నక్క రమేశ్,గందం శ్రీనివాస్,నరేశ్,శ్రీనివాస రెడ్డి, లక్ష్మయ్య,ధర్మయ్య ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు..

రామగుండం సెప్టెంబర్ 28, (నిజం న్యూస్) ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదూ.శాంతియుతంగా బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలి.పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట వద్ద సోమవారం రోజున బతుకమ్మ వేడుకలను దృష్టిలో పెట్టుకొని బతుకమ్మ ఆడే ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా.. ఉండేందుకు తగు ఏర్పాట్లను పరిశీలించిన,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా..ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని,సద్దుల బతుకమ్మ పండగలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలను అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో,నిమజ్జనం చేసే ప్రాంతాల్లో స్థలాలు చదును చేయడం,లైటింగ్,ఇతర సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించాలని సూచించారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు శాంతియుత



వాతావరణంలో ప్రజలు ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే విజయరమణ రావు పిలుపునిచ్చారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పండుగల సందర్భంగా..పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో.. పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,మున్సిపల్ ఎ.ఈ,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప,మాజీ కౌన్సిలర్లు, అధికారులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# గ్రంథాలయ నూతన చైర్మెన్‌ను సన్మానించిన నాయకులు

జడ్చర్ల సెప్టెంబర్28,(నిజంచెపుతాం)బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్, ఫకీర్ హక్కుల సంఘము వ్యవస్థాపక అధ్యక్షులు ఫకీర్ జహంగీర్ పాషా,బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గొడుగు నర్సిములు, కట్ట మురళి, బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ కార్మిక, కర్షకుల, నిరుపేదల అభివృద్ధి కోసందాదాపు50సంవత్సరాలనుండి సేవలందిస్తున్న వాల్మీకి సంఘము వ్యవస్థాపక అధ్యక్షులు అయ్యన్న నిరుపేదల ప్రజా బంధువు అని, ఫకీర్ నగరి కాలనీ, వాల్మీకి నగర్, రాజీవ్ నగర్ కాలనీ, బండవాయి గుడిసెల కాలనీ, ల ఏర్పాటులో కీలకపాత్ర పోషించి వేలాది మంది నిరుపేదలకు ఆశ్రయం కల్పించిన గొప్ప



సంఘ సేవకులని ఆయన సేవలను కొనియాడారు. బాదేపల్లి గ్రంథాలయ నూతన చైర్మన్ గా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని శాలువా కప్పి సన్మానించారు.

# భాజపా ఆధ్వర్యంలో కుర్వగడ్డపల్లి గ్రామంలో 126వ మాన్ కీ బాత్ కార్యక్రమం విజయవంతం

జడ్చర్ల సెప్టెంబర్ 28, (నిజం చెపుతాం)జడ్చర్ల మండలంలోని. ఆదివారం కుర్వగడ్డపల్లి గ్రామంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు 126వ మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని భాజపా భూత్ అధ్యక్షులు తిరుపతి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల భాజపా నాయకత్వం చురుకుగా పాల్గొంది. మండల అధ్యక్షులు యట రామకృష్ణ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్ గౌడ్ మండల ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్, శ్రీనాథ్ మండల కోశాధికారి గౌరీ శంకర్మండల కార్యదర్శి కుమార్ యాదవ్తదితరులు తమ హాజరుతో కార్యక్రమాన్ని మరింత భవ్యంగా చేశారు.అలాగే, భాజపా సీనియర్ నాయకులు వెంకట్ ముదిరాజ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఈశ్వర్, పవన్, శివశంకర్, రోహిత్, రాజు, కురుమయ్య యాదవ్ లు కూడా పాల్గొన్నారు.ప్రధాని



మోడీ సందేశాన్ని గ్రామస్థులతో కలిసి వీక్షించడం ద్వారా, ప్రజల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత వంటి అంశాలపై చైతన్యం ఏర్పడిందని భాజపా నేతలు తెలిపారు.

# మెడిసిన్ సీటు సాధించిన లోకేష్‌కు ఆర్థిక సహాయం అందజేత

తొర్రూరు సెప్టెంబర్ 28(నిజం చెప్పుతాం) చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు లోకేష్ ఇటీవల విడుదలైన నీట్ ఫలితాలలో ఉత్తమ ర్యాంక్ సాధించి ప్రభుత్వ మెడికల్ కళాశాల మంచిర్యాలలో అడ్మిషన్ పొందడంతో ఆదివారం విద్యార్థి తన పేరెంట్స్ తో కలిసి తాను 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకున్న లిటిల్ ఫ్లవర్ పాఠశాలకు వెళ్ళి యాజమాన్యాన్ని ఉపాధ్యాయులను కలిసి కృతజ్ఞతలు తెలిపి వారి ఆశీర్వాదాన్ని తీసుకున్నాడు. కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి లోకేష్ ను అభినందించి శాలువాతో సత్కరించి,ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహకారం అందించారు.ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి కూడా పట్టణ ప్రాంతాల్లో చదివిన విద్యార్థులకంటే ఉత్తమ విద్యార్థులను తయారు చెయ్యడమే మా లక్ష్యమని, ఈ సారి ముగ్గురు విద్యార్థులు మా పాఠశాల నుండి మెడిసిన్ సాధించారని అన్నారు. మా పాఠశాల నుండి ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్ళే పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తామని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రతి సంవత్సరం పాఠశాలలో



జరిగే కార్యక్రమాలకు ఆహ్వానించి వారిద్వారా ఇప్పుడు చదువుతున్న విద్యార్థులకు ప్రేరణ కలగజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నాగిరెడ్డి,సంపత్ కుమార్,ప్రిన్సిపాల్ నాగేశ్వర్ రావు,ఉపాధ్యాయులు ఓంప్రకాష్, మురళీకృష్ణ, భాస్కర్, సూర్య,విద్యార్థి తండ్రి యాకన్న, గ్రామస్థులు మహేందర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్ తదితర మత్తు పదార్ధాల కు వ్యతిరేకంగా పోరాడుదాం

తొర్రూరు సెప్టెంబర్ 28(నిజం చెప్పుతాం) భారతదేశ దాస్య శ్రుంకలాలను తెంచటానికి ప్రాణాలు అర్పించిన షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం అని ప్రగతిశీల యువజన సంఘం మహబూబాబాద్ (%జూఎశ్రీ%)జిల్లా ప్రధాన కార్యదర్శి కంధాల రంగయ్య అన్నారు. విప్లవ వీరుడు భగత సింగ్ 118 వ జయంతి సందర్భంగా నేడు తొర్రూర్ బస్టాండ్ బస్టాండ్ ఎదురుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలు గాలి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ భారతదేశంలో యువతరం డ్రగ్స్ గంజాయి తదితర మత్తుపదార్థాల సేవిస్తూ దారి తప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేస్తే వాటిని అరికట్టవచ్చుని ఆయన తెలిపారు. యువతరంలో రోజురోజుకు అడుగంటుతున్న సామాజిక స్పృహ




సామాజిక చైతన్యాన్ని పెంపొడిచే బృహత్తరమైన కృషి ప్రతి ఒక్కరు సాగించాలని అన్నారు. రేపటి భవిష్యత్ తరానికి అనేక సామాజిక రుగ్మతలు వెంటాడుతున్నాయని వాటిపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. పంజాబ్ లో జన్మించిన భగత్ సింగ్ వలస పాలకులైన ఆంగ్లేయులపై విప్లవ దృఢదీక్షతో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా యువతరాన్ని కూడగట్టి చారిత్రాత్మక పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఆయన స్ఫూర్తి నేటి యువత మార్గదర్శకంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బంగారు శ్రీనివాస్ జిల్లా నాయకులు ధరావత్ సంతోష్, మురళి వెంకన్న సాగర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ దశమి మరుసటి రోజు ఇండ్లు లేని నిరుపేదల గృహప్రవేశాలు...

**- ప్రజా ప్రతినిధులు అధికారులకు ఇదే మా ఆహ్వానం.**

**- సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్.**

తొర్రూరు సెప్టెంబర్ 28 (నిజం చెప్పుతాం)గోపల గిరి రోడ్డులో నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ల వద్ద పది రోజులుగా మహిళలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు అధికారులకు ఉలుకు పలుకు లేకుండా వ్యవహరిస్తున్న తీరును భరించలేక విజయదశమి మరుసటి రోజు ఇండ్లు లేని నిరుపేద మహిళల లబ్ధిదారులతో గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సిపిఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అన్నారు. ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ల వద్ద 10 వరోజు నిరసన కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సంఘీభావం ప్రకటించారు. అనంతరం పట్టణ కార్యదర్శి కొమనబోయిన యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్ లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు తో కలిసి మాట్లాడుతూ పది రోజులుగా డబుల్ బెడ్ రూమ్ ల వద్ద బతుకమ్మలతో నిరసన తెలుపుతున్న మహిళల పట్ల ప్రజా ప్రతినిధులు అధికారులకు ఇంత నిర్లక్ష్య వైఖరి తగదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ అంటేనే బతుకమ్మ పండుగ బతుకమ్మ అంటేనే తెలంగాణ అలాంటి పండుగను కూడా మహిళలు వదిలేసి డబుల్ బెడ్ రూమ్ ల వద్ద నిరసన



తెలుపుతుంటే అధికారుల సైతం నిమ్మకు నీరత్తినట్టు ఉండటం ఎంతవరకు సమంజసం అని అన్నారు. విజయదశమి వెళ్లిన తెల్లారి ఇల్లు లేని నిరుపేదలతో కలిసి డబుల్ బెడ్ రూమ్ లో గృహప్రవేశాలు నిర్వహిస్తున్నామని ఈ గృహప్రవేశ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు అధికారులు ఇదే మా ఆహ్వాన పత్రికగా భావించి విజయదశమి మరుసటి రోజు మా గృహప్రవేశానికి రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు డోనుక దర్గయ్య, కొండ రాము, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్.కె అమీర్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ సభ్యులు శోభ, ధర్మన్న, వరలక్ష్మి, సాయిలు, షమీనా, అమీనా, అరుణ, రేణుక, శ్రీలత, భవాని, మమత, రాములమ్మ, శ్రీను, అఖిల్, సంధ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రైజ్ మనీ అందజేసిన 5 వ వార్డు కౌన్సిలర్ నవనీత కొండలు

జడ్చర్ల సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం) మున్సిపాలిటీ పరిధిలోని 5 వ వార్డులోని నాగసాలలో దసరా పండుగ సందర్భంగా యువకులు ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది, ఈ కబడ్డీ పోటీలో గెలుపొందిన టీమ్ లకు మొదటి ప్రైస్ మనీ రెండోవ ప్రైస్ మనీ అందించిన 5 వ వార్డు కౌన్సిలర్ కే,నవనీత కొండలు . ఈ సందర్భంగా మాట్లాడుతూ దసర పండుగ సెలవులు వృధా చేయకుండా క్రీడారంగంలో రాణిస్తున్నందుకు యువతను కౌన్సిలర్ నవనీత కొండలు అభినందించారు నాగసాల గ్రామ పేరును జిల్లా స్థాయిలో నిలబెట్టేందుకు యువత కృషి చేయాలని కోరారు, యువతకు అన్ని విధాలా అండగా ఉంటానని తన సహకారం వుంటుందని నవనీత కొండలు



పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో శ్రీను, రఘు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# 56వ వారం విజయవంతంగా కొనసాగిన ఉచిత భోజన కార్యక్రమం

నవాబ్ పేట్ సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం) ఆదివారం నవాబుపేట మండల కేంద్రానికి సంత కొరకు (అంగడి) చుట్టుముట్టు గ్రామాల నుండి మరియు తండాల నుండి దాదాపు 70 గ్రామాల నుండి వచ్చే ప్రజల కొరకు జెకె కుటుంబ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత భోజనం విజయవంతంగా ముగిసింది




# గిరిజన తండ బిడ్డ గ్రూప్ సెకండ్ ఆరవ ర్యాంక్

గార్ల, సెప్టెంబర్ 28, నిజం న్యూస్: - గార్ల మండలం మర్రిగూడెం కొత్త కాలనీ నుంచి మర్రిగూడెం గ్రామానికి చెందిన బోడాహరిలాల్ హెడ్ కానిస్టేబుల్ కుమార్తె కుమారి బోడ మౌనిక రిలీజ్ అయిన గ్రూప్, సెకండ్ పోస్టు ల నందు ఎస్టి కేటగిరీలో ఆరవ వ ర్యాంకు సాదించింది. గ్రూప్ సెకండ్ లో సెక్రెటరీ హైదరాబాద్, లోని ఏఎస్ఓగా ఆఫీసర్ గా సెలెక్ట్ అయినందుకు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు మరియు మర్రిగూడెం గ్రామ తండా నాయకులు తరఫున ధన్యవాదములు తెలిపారు.భవిష్యత్తులో ఇంకా ర్యాంకులు సాధించి గ్రామానికి, మండలానికి, పేరు తేవాలని అభినందించారు.



# శివాజీ యువజన మండలి కార్యాలయానికి ఫర్నిచర్ అందజేసిన వ్యాపార వేత్త తొర్ర విష్ణు


ఆత్మకూర్(ఎం) సెప్టెంబర్ 28(నిజం చెప్పుతాం) మండల కేంద్రంలోని శివాజీ యువజన మండలి కార్యాలయానికి ఫర్నిచర్ కావాలి అని తెలియజేయగానే, తొర్ర యాదమ్మ జ్ఞాపకార్థంగా,వారి కుమారుడు,ప్రముఖ పారిశ్రామిక వేత్త మరియు సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తొర్ర విష్ణు తమ సహృదయతను చాటుతూ స్వచ్ఛందంగా ఫర్నిచర్ అందజేయడం జరిగింది వారి దాతృత్వానికి శివాజీ యువజన మండలి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ,వారి సేవా భావనకు అభినందనలు తెలిపి వారికీ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్, సరస్వతి విద్యాలయం ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య, రాచమల్ల సత్తయ్య, రంగ శ్రీను, ఎలగందుల శ్రీను, కోరే వెంకన్న, యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీనివాస చారి,మురారిశెట్టి వెంకన్న, తవిటి వెంకన్న,సాధు కార్తీక్, కోరే మహేష్, పంజాల వివేకానంద, పంజాల రాజు, నాతి వినయ్, కోరే హరీష్, లోడి ప్రదీప్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూర్ మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ పండగ శుభాకాంక్షలు

**- కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి**

ఆత్మకూర్(ఎం) సెప్టెంబర్ 28(నిజం చెప్పుతాం) ఆత్మకూర్ మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పకృతిని ఆరాధిస్తూ పూలను దైవంగా పూజించే గొప్ప పండగ



బతుకమ్మ అని ప్రపంచ వ్యాప్తంగా పూలతో దేవుళ్ళను పూజిస్తారు కానీ పూలనే దైవంగా పూజించే గొప్ప సంస్కృతి సంప్రదాయం మనదని మనందరికీ బతుకునిస్తున్న పకృతికి కృతజ్ఞతలు తెలియజేసే అర్థం బతుకమ్మలో ఉందని తీరొక్క పూలతో రంగు రంగుల పూలతో బతుకమ్మను అలంకరించి మహిళలు ఎంతో భక్తి శ్రద్దలతో పూలను పూజించే సంస్కృతి సంప్రదాయం మన స్వంతమని అన్నారు.

# పల్లెర్ల గ్రామంలో స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

**- మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్**

ఆత్మకూర్(ఎం) సెప్టెంబర్ 28(నిజం చెప్పుతాం) పల్లెర్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ రేపు జరగబోయే స్థానిక ఎన్నికలలో పల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పార్టీ కోసం నాయకులు ఐక్యంగా ఉండి పార్టీ కోసం పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో కోరే బిక్షపతి జిల్లా నాయకులు మామిడి శ్రీనివాస్ రెడ్డి మండల సెక్రెటరీ జనరల్ గడ్డం దశరథ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గానగాని మల్లేష్ గౌడ్ మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, నిమ్మ రెడ్డి నరేందర్ రెడ్డి వంటిపెట్టి మహేందర్ రెడ్డి




లోడి రాజేందర్ గౌడ్, మేడి లక్ష్మి రామ లక్ష్మయ్య,మంగ శ్రీనివాస్ జలపాల శేఖర్, అంబోజు నాగయ్య నిమ్మ రెడ్డి అశోక్ రెడ్డి,దండు ప్రసన్న యాట వెంకన్న,దండు మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ అమ్మవారి మహా చండీ దేవి అలంకరణ

ఆలేరు సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో శ్రీ దుర్గా యూత్ ఆధ్వర్యంలో కనకదుర్గమ్మ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగాయి.ఆదివారం నాడు ఏడవ రోజు సందర్భంగా అమ్మవారు శ్రీ మహా చండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.సిద్ధాంతి పాండురంగ శాస్త్రి పర్యవేక్షణలో గుమ్మడి శ్రీ కనకదుర్గ ప్రసాద్ రావు,బొంకూరి భాగ్యమ్మ భాగ్యలక్ష్మి,మల్లన్న దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో మడిపల్లి రమేష్, సుధాకర్,బాలరాజు,బైరి వెంకన్న,నలవాల నరసింహులు,వెంకటేశం,పార్వతి లింగమూర్తి,శేఖర్,రాజు,ప్రశాంత్ రెడ్డి,మహేష్ గౌడ్,రాజయ్య గౌడ్,జగన్,పాండు,భాస్కర్,రవితో పాటు



కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి మహా చండీ దేవి రూపాన్ని దర్శించి ఆశీర్వాదాలు పొందారు.

# భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు చేయాలి

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు**

వలిగొండ సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం)వలిగొండ పట్టణ కేంద్రంలో కామ్రేడ్ మారోజు నరసింహ చారి అధ్యక్షతన కామ్రేడ్ భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ దేశం కోసం తన ప్రాణాలను లెక్కచేయకుండా స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ఉరికొయ్యలను ముద్దాడిన వీర కిషోరం భగత్ సింగ్ అని అన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. దేశవ్యాప్తంగా పాఠ్యపుస్తకాలలో వారి జీవిత చరిత్రను పొందుపరచాలని అన్నారు. అదేవిధంగా ఈ దేశంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను పార్లమెంట్లో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎదురు తిరిగి ఈ



దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని ఆనాడు భగత్ సింగ్ బ్రిటిష్ పార్లమెంట్ పై బాంబులు వేసి కరపత్రాలు విసిరినాడని అన్నారు. నేటి యువత వారి ఆదర్శభావాలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, మెట్టు లక్ష్మీనారాయణ, గుండెగాని నాగరాజు, బాలగోని రాజు, బాలాగోని మచ్చగిరి, దాసరి మణికుమార్, కనబోయిన శివసాయి, ఆదిమూలం రమేష్, ఉప్పలయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత శక్తితో మంతపురి కుమ్మర సంఘం కొత్త కమిటీ బాధ్యతలు స్వీకరణ

ఆలేరు సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని మంతపురి గ్రామంలో ఆదివారం రోజున కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నికలు ఘనంగా జరిగాయి.రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం నాయకత్వంలో,జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలేరు మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్,కో కన్వీనర్ జీవిలిక పల్లి సత్యనారాయణ,కొరుటూరి ఉపేందర్ ల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది.ఈ ఎన్నికలో గౌరవ అధ్యక్షులుగా కొరుటూరి కిష్టయ్య,అధ్యక్షులు కోరుటూరి సిద్ధులు,ఉపాధ్యక్షులు కొరుటూరి చిన్న సిద్ధులు,ప్రధాన కార్యదర్శి కొరుటూరి రామచంద్రయ్య,కోశాధికారి కొరుటూరి పెద్ద రాములు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మండల కన్వీనర్ సుధీర్ మాట్లాడుతూ కుమ్మరి కుల ఐక్యత,అభివృద్ధి,భవిష్యత్తు తరాలకు మద్దతు అందించడమే మా ప్రధాన లక్ష్యం.గ్రామ స్థాయిలో ఎన్నుకున్న ఈ కమిటీ కులస్తుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తుంది. ప్రతి సభ్యుడు సమాన హక్కులు,గౌరవం పొందేలా సంఘం ముందుకు నడుస్తుంది అని తెలిపారు.గ్రామ కుమ్మర కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గంగాధరి సత్తయ్య,గంగాధరి పరమేశ్వర్,గంగాధరి కిరణ్ కుమార్,పటేల్ గూడెం గ్రామ అధ్యక్షుడు గణేష్,శరాజీపేట గ్రామ అధ్యక్షుడు శనిగరం రవీందర్,కోరుటూరి ప్రభాకర్, కోరుటూరి బిక్షపతి,కోరుటూరి సుధాకర్,కొరుటూరి పరశురాములు,కోరుటూరి మధు,కొరుటూరి సతీష్,కోరుటూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# సామాజికవేత్త,న్యాయవాది నర్రి స్వామికి"సంగోలి రాయన్న"జాతీయ అవార్డు ప్రదానం

చౌటుప్పల్,సెప్టెంబర్28(నిజం చెపుతాం):హైదరాబాదులోని త్యాగరాయ గాన సభ వేదికలో జరిగిన సంగోలీ రాయన్న క్రాంతి సేన,ఆర్ కే ఎల్ కళ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ"సాంగోలి రాయన్న"పురస్కారాన్ని సామాజికవేత్త,ప్రముఖ న్యాయవాది నర్రి స్వామికి ప్రధానం చేశారు.ఈ సందర్భంగా అవార్డును స్వీకరించిన నర్రి స్వామి మాట్లాడుతూ.. గత పదిహేను సంవత్సరాలుగా వారు చేస్తున్న సేవలకు గాను జాతీయ నాయకుడు సంగోలి రాయన్న అవార్డుని అందుకోవడం చాలా సంతోషకరమన్నారు.ఈ అవార్డు మేము చేస్తున్నటువంటి సామాజిక కార్యక్రమాలన్నీ ఇంకా పెంచడం కోసం ఉపయోగపడతాయి అన్నాడు.ప్రతి ఒక్కరూ సంగోలి రాయన్న ను స్ఫూర్తిగా తీసుకొని రాబోయేటటువంటి రోజుల్లో బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంగోలి రాయన్న క్రాంతి సేన నాయకుడు నగేష్ కురుమ మాట్లాడుతూ.. నర్రి స్వామి కురుమ రాష్ట్రవ్యాప్తంగా అనేక మైనటువంటి సేవా కార్యక్రమాలు చేస్తూనే, న్యాయవాదులకు రక్షణ చట్టాల కోసం నిరంతరం కృషి చేస్తున్నాడు.కాబట్టి జాతీయ పురస్కారం సంగోలి రాయన్న అవార్డు అందజేయడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి,రిటైర్డ్ ఐఆర్ఎస్ ఆఫీసర్ బీరప్ప,ప్రముఖ సంఘ సేవకురాలు దుర్గా భవాని అనేకమంది కవులు,కళాకారులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ మున్సిపాలిటీలో ప్రధానమంత్రి"మన్ కీ బాత్"కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నేతలు

చౌటుప్పల్,సెప్టెంబర్28 నిజం చెపుతాం):భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 28,29,32, 39,40,51,53,56 వ బూతులలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 126వ,ప్రాయోజిత"మన్ కీ బాత్"(మనసులో మాట) కార్యక్రమంలో ఆదివారం దేశ ప్రజలనుదేశించి మాట్లాడారు.భారత స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ పుట్టినరోజు.అదేవిధంగా గాయని లతా మంగేష్కర్ జన్మదినం అని గుర్తు చేశారు.ఆంగ్లేయులకు భగత్ సింగ్,వారి మిత్రబృందం బందీలుగా దొరికినప్పుడు మమ్మల్ని ఉరి తీయొద్దు,కాల్చి చంపండని వారికి లేఖ రాశారు.భగత్ సింగ్ ధైర్య సాహసలకు ఇదొక నిదర్శనం.అదేవిధంగా లతా మంగేష్కర్ ఎన్నో జాతీయ గీతాలను ఆలపించి దేశ ప్రజలకు గాంధార్వాన్ని వినిపించారు. దుర్గామాత నవరాత్రులు ప్రతి భారతీయులు జరుపుకుంటున్నారు.సముద్రంలో 50 వేల కిలోమీటర్లు గాలి వేగంతో ప్రయాణించిన లెఫ్టినెంట్ కమాండర్ రూప,లెఫ్టినెంట్ కమాండర్ దిల్నా,లను అభినందించారు.దేశ ప్రజలకు దసరా,దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఆర్ఎస్ఎస్ 1925 స్థాపించి ఈ దసరాకు 100 సంవత్సరాలు పూర్తయితున్న సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఎంతో అద్భుతమైనది అపూర్వమైనది.అంతే ప్రేరణాత్మకమైనది.నేటికీ వందేళ్ళ క్రితం రాష్ట్రీయ స్వయంసేవ సంఘం స్థాపించినప్పుడు దేశం శతాబ్దాల నాటి బానిసత్వపు సంఘాలలో బంధించబడి ఉంది. శతాబ్దాలనాటి ఈ బానిసత్వం మన స్వాభిమానానికి, ఆత్మవిశ్వాసానికి లోతైన గాయాన్ని చేసింది. ప్రపంచంలోకెల్లా ప్రాచీన నాగరికత ముందు తన ఉనికిని తాను తెలుసుకోవాల్సిన



ఆపద ఎదురైంది.అందువల్ల దేశ ప్రజలు స్వాతంత్రంతో పాటుగా దేశం ఆలోచన బానిసత్వం నుంచి కూడా విముక్తిని పొందాల్సిన అవసరం కూడా ముఖ్యంగా మారింది ఇంతలో పరమ పూజ్యులైన డాక్టర్ హెడ్గేవర్ ఈ విషయంలో ఆలోచన మొదలుపెట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్,మాన్ కి బాత్ చౌటుప్పల్ మున్సిపల్ కన్వీనర్ రమణగోని శంకరయ్య,సీనియర్ నాయకులు దూడల బిక్షం గౌడ్,గుజ్జుల సురేందర్ రెడ్డి,ఊడుగు వెంకటేశం గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి,ఉడుగు యాదయ్య గౌడ్,కడారి ఐలయ్య యాదవ్,పర్నే శ్రీనివాస్ రెడ్డి,కొండాపురం దుర్గయ్య,తూర్పునూరి నరసింహ,పర్నే శేఖర్ రెడ్డి, జి.వెంకట్ రెడ్డి,పి.అంజిరెడ్డి, పి.మహేశ్వర్ రెడ్డి,బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్,ఇటికాల దామోదర్ రెడ్డి,పి.సంతోష్ రెడ్డి,బి.లింగస్వామి,బి.గణేష్,శివశంకర్,బత్తుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ లను అధికారులు ఇష్టానుసారంగా ప్రకటించారు

**- ఈ రిజర్వేషన్ ప్రక్రియను బిఎస్పి పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది**

**- బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు అసెంబ్లీ అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్**

చౌటుప్పల్,సెప్టెంబర్28 (నిజం చెపుతాం):మునుగోడు నియోజకవర్గం లోని వివిధ మండలంలో,మరి ముఖ్యంగా చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి స్థానిక సంస్థల రిజర్వేషన్ ప్రక్రియలలో వార్డు సభ్యుల రిజర్వేషన్ ఎంపిక విధానంలో అధికార నెపంతో కొంతమంది వ్యక్తుల సూచన మేరకు స్థానిక అధికార యంత్రాంగం తమ ఇష్టానుసారంగా వార్డు రిజర్వేషన్లు ప్రకటించిందని బహుజన సమాజ్ పార్టీ మునుగోడు అసెంబ్లీ అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్ అన్నారు.ఈ రిజర్వేషన్ల ప్రక్రియను బీఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కావాలని ఎస్సి జనాభా ఉన్న వార్డులోఓబీసీ,బీసీ జనాభా ఉన్న వార్డులో జనరల్ రిజర్వేషన్ పెట్టి స్థానిక సంస్థలలో కూడా రెడ్డిలకు అధికారం ఉండాలని చేస్తుంది.దీనిని గ్రామాలలో ఉన్న యువత ఓటర్లు అందరూ గమనించగలన్నారు.ఇలా కాకుండా ఎస్సి జనాభా ఉన్న వార్డులో ఎస్సి రిజర్వేషన్,బీసీ జనాభా ఉన్న వార్డులో బీసీ రిజర్వేషన్ లను కేటాయించాలి.తక్షణమే మార్చాలని ఎంపీడీఓ, అధికారులకు మీడియా ముఖంగా తెలియజేశారు.ఇది



చాలా నీచమైన చర్య.దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ ఓట్ల చోరీ జరిగిందని ప్రచారం చేస్తుంటే,కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్టంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎన్నికల్లో సీట్ల చోరీ చేయడానికి కంకణం కట్టుకున్నాడన్నారు. కాబ్బటి ప్రజలారా మళ్ళీ మోసపోకండి.తక్షణమే రాష్టంలో ఉన్న అధికార పార్టీ మరియు అధికారులు కూడా దీని గురించి ఇంకోసారి అలోచించి చర్చ జరపాలి.బహుజన ప్రజల బ్రతుకులతో ఆడుకోవొద్దు అని తగరం సుభాష్ చంద్రబోస్ తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరి జనాభా ఎంతో,వారి వాటా అని ప్రగల్బాలు పలికిన మన ముఖ్యమంత్రి దీని మీద విశ్లేషించిన తర్వాత ముందుకు వెళ్ళాలని డిమాండ్ చేశారు.

# దత్తాయపల్లి నుండి ఇబ్రహీం పూర్ వెళ్ళే రోడ్డుకు..

**- మరమ్మతులు చేయించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు..**

**- కృతజ్ఞతలు తెలియజేసిన...**

**- తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్..**

**- ఎరుకల వెంకటేష్ గౌడ్..**





తుర్కపల్లి, సెప్టెంబర్ 28(నిజం చెపుతాం) :తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామం నుండి ఇబ్రహీంపూర్ వైపు వెళ్ళే రోడ్డులో ఇటీవల కురిసిన బారి వర్షాలకు ప్రజలు ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్న సమస్యను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వెంటనే స్పందించి తాత్కాలికంగా గుంతలను పూడ్చించి త్వరలో పూర్తి స్థాయిలో రోడ్డు వేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. అప్పటి అప్పుడు టిప్పర్లు డోజర్ తో కంకర డస్ట్ కుప్పలను నేర్పించడం ప్రమాదాలను నివారించడం జరిగిందనీ దత్తాయపల్లి గ్రామ ప్రజలు ప్రయాణికులతో పాటు ఈ రోడ్డు గుండా ప్రయాణించే ఆయా గ్రామాల ప్రజలు ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు ఈ ప్రాంత ప్రజలు ప్రయాణికులందరూ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియ జేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దత్తాయపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్,ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు దానబోయిన బొందయ్య,యువజన కాంగ్రెస్ మండల నాయకులు, జిట కిషన్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# న్యాయవాదులకు లీగల్ రెమెడీస్ పుస్తకాల అందజేత

కాకినాడ, సెప్టెంబర్ 28 (నిజం ప్రతినిధి): యువ న్యాయవాదుల్లో పఠనాశక్తిని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో లీగల్ రెమెడీస్ పుస్తకాలను అందజేస్తున్నట్లు కాకినాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది పేపకాలయ రామకృష్ణ అన్నారు. ఆదివారం కాకినాడలోని న్యాయవాది రామకృష్ణ కార్యాలయంలో ఆయన గురువు అయిన ప్రముఖ న్యాయవాది దురిశేటి శేష అప్పారావు(లేటు) జయంతిని పురస్కరించుకుని యువన్యాయవాదులకు ఒక్కొక్క పుస్తకం సుమారు రూ. వెయ్యి విలువజేసే 150 లీగల్ రెమెడీస్ పుస్తకాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షకార్యద లు ఏలూరి సుబ్రహ్మణ్యం, చక్కపల్లి వీరభద్రరావు(చంటి), దూళ్ళ మల్లేశ్వరరావు, ఇతర న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



# నెక్కొండ మండలం చలో మానుకోట
# లంబాడీల ఐక్యత విజయవంతం

నర్సంపేట నియోజకవర్గం 28సెప్టెంబర్ 2025 (నిజం చెపుతాం న్యూస్ ):మానుకోట లో జరిగిన లంబాడీ ల సింహ గర్జన ఆత్మ గౌరవ సభ కు వివిధ ప్రాంతాలనుండి తండోపా తండాలుగా లంబాడి లు తరిలి వచ్చి విజవంతం చేసినందుకు గోర్ సేన రాష్ట్ర కార్యదర్శి బోడ కిషన్, జిల్లా అధ్యక్షులు దారావత్ కిషన్, వరంగల్ రూరల్ జిల్లా మీడియా వింగ్ భూక్యా వెంకన్న రాథోడ్ మరియు ఖానాపూర్ గోర్ సేన మండల అధ్యక్షులు తేజవత్ లవన్ నాయక్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా నెక్కొండ మండల ప్రజలు, వంకుడోతు బాలు, వంకుడోత్ రమేష్, భూక్య రవి, భూక్య వెంకటేష్, భూక్య భద్రు, వంకుడోత్ వీరన్న, వంకుడోత్ శ్రీకాంత్, వంకుడోత్ చంద్రు, వాగ్య, చెన్నరావుపేట భాస్కర్, లింగయ్య మరియు ఖానాపూర్ మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు





## కృషి ఐటిఐ మరియు వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాలలలో ఆయుధ పూజ






భువనగిరి పట్టణ కేంద్రంలోని కృషి ఐటిఐ,వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఆయుధ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ…మన భారతీయ సంస్కృతిలో ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత ఉంటుంది. ఆయుధపూజ దసరా పండుగలో ముఖ్యమైన భాగం. ఈ రోజు మనం ఉపయోగించే పరికరాలు, యంత్రాలు,వాహనాలు, ఆయుధాలు అన్నిటిని శుభ్రపరచి,అలంకరించి, పూజిస్తాం. ఇది కేవలం ఆచారం మాత్రమే కాదు మనకు ఉపకారకమైన సాధనాల పట్ల కృతజ్ఞత తెలుపే రోజు అని అన్నారు. కృషి ఐటిఐ మరియు వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వృత్తికి ఆయా పరికరాలు ఎంత ముఖ్యమో మనందరికీ తెలుసు. రైతుకు పంట కోసే పరికరాలు,కార్మికుడికి తన పనిముట్లు,సైనికుడికి ఆయుధాలు, విద్యార్థికి పుస్తకాలు ఇవన్నీ మన విజయానికి ఆధారాలు. ఆయుధపూజ మనలో క్రమశిక్షణ,శ్రమపట్ల గౌరవం,కృతజ్ఞతను పెంపొందిస్తుంది. ఆదివారం రోజు మనం పరికరాలను పూజిస్తూ,"మన శ్రమే దేవత" అన్న సత్యాన్ని గుర్తుచేసుకోవాలి. కష్టపడి పనిచేస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. ఈ సందర్భాన్ని ఉపయోగించుకొని మనమంతా శుభ్రత,క్రమశిక్షణ,శ్రమపట్ల గౌరవం అనే విలువలను ఆచరిద్దాం.అందరికీ ఆయుధపూజ శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తోపాటు తన్వి శ్రీ అక్షర,సాయి నిహాల్,కృషి ఐటిఐ అధ్యాపకులు, విద్యార్థులు మరియు వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు అధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నవ్వుల వేణుమాధవ్ జయంతి వేడుకలు

కోదాడ,సెప్టెంబర్ 28 ( నిజం చెపుతాం న్యూస్ ) కోదాడలోని తెర సాంస్కృతిక కళామండలి ఆధ్వర్యంలో నవ్వులరేడు, సినీ హాస్యనటులు, నంది అవార్డు గ్రహీత వేణుమాధవ్ జయంతి వేడుకలను "తెర" కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. తెర సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ… తన చేష్టల ద్వారా, హావభావాల చేత హాస్యాన్ని పలికిస్తూ విద్యార్థి దశ నుండే అనేక ప్రదర్శనలు ఇచ్చి అందరినీ రంజింపజేశారు. రంగస్థలంపై, అలాగే సినీ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. తన మిమిక్రీ కళ చేత రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల ప్రదర్శనలు ఇచ్చి కళాప్రియుల చేత శభాష్ అనిపించుకున్నారు. ముఖ్యంగా సింహాద్రి, లక్ష్మి, దిల్, చత్రపతి, తొలిప్రేమ, లాహిరి లాహిరి లాహిరిలో, సింహ లాంటి సినిమాలో ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించారు. భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ నటన ద్వారా సజీవంగా ఎప్పటికీ ఉంటారు. "తెర" సాంస్కృతిక కళామండలి గౌరవ సలహాదారులు పార సీతయ్య మాట్లాడుతూ… వేణుమాధవ్ కోదాడలో అందరివాడుగా కలిసి ఉండే వారని, సినిమా రంగంలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ కోదాడని మరచిపోలేదని, రాష్ట్రంలో వరదలు వచ్చినప్పుడు కోదాడలో వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించి ఆనాటి ముఖ్యమంత్రి రోశయ్య గారికి అందించామని, కార్గిల్ అమరుల కోసం నిధి



సేకరించారని, కోదాడలో పచ్చదనం, పరిశుభ్రత, హరితహారం లాంటి సాంఘిక సేవా కార్యక్రమాలలో పాల్గొని యువతను చైతన్యపరిచారని, ఎంత అలసిపోయినప్పటికీ వేణుమాధవ్ హాస్య సన్నివేశాలు చూస్తే ఊరట కలుగుతుందని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో షేక్ మీరా, షేక్ పీర్ సాహెబ్, పాలూరి సత్యనారాయణ, కంచుకొమ్ముల శంకర్, గార్లపాటి వీరారెడ్డి, గుండెల సూర్యనారాయణ యాదవ్, షేక్ యాకూబ్, ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, బుడిగం నరేష్, పెద్దినేని రామారావు, కోలా శ్రీనివాసరావు, దర్శకులు తిరూప్, మచ్చ ఉపేందర్,కందిబండ ఉపేందర్ రావు, ప్రభాకర్ రావు,సతీష్ మొదలగు వారు పాల్గొన్నారు.

## గ్రూప్ టు లో మెరసిన ఆణిముత్యాలు

**- కాంచనపల్లి సురేష్ ఆనంద్..**





మాడ్గుల,సెప్టెంబర్ 28(నిజం చెపుతాం): మండల పరిధిలోని నాగిల్ల గ్రామానికి చెందిన గీతా కార్మిక కుటుంబాలకు చెందిన చంద్రయ్య లచ్చలమ్మ, కీర్తిశేషులు నరసింహ వెంకటమ్మ దంపతుల కుమారులు సురేష్ అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ గా, ఆనందు డిప్యూటీ తాహా సిల్దార్ గా ఆదివారం వెలుబడిన ఫలితాలలో హర్వ త సాధించినట్లు వారు తెలిపారు.సురేష్ విద్యాభ్యాసం నవోదయలో స్ఫూర్తి కాలేజీలో డిగ్రీ,ఆనంద్ జడ్పిహెచ్ఎస్ నాగిళ్ళ,ఇంటర్ నారాయణ కాలేజ్,డిగ్రీ సైఫాబాద్ కాలేజీలో పూర్తి చేశారు. తల్లిదండ్రుల సహకారం,గురువుల మార్గదర్శకత్వంలో కష్టపడి ఫలితాలను సాధించినట్లు వారు తెలిపారు.ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ముల పిల్లలు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## బ్యాంకు కాలనీ దుర్గామాత అమ్మవారి కి ఒడి బియ్యం

- సమర్పించుకున్న కార్పొరేటర్ బన్నాల
దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం)చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీ దుర్గామాత అమ్మవారి ఆలయంలో కుటుంబ సమేతంగా అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించుకున్న కార్పొరేటర్ బన్నాల గీత అనంతరం కళ్యాణపురి కాలనీ లో ఏర్పాటు చేసిన చండీ హోమం కార్యక్రమంలో దుర్గామాత అమ్మవారి మండపాలను దర్శించుకున్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ లోని సాయిరాం నగర్ కాలనీలో రాఘవేంద్ర నగర్ కాలనీలో కళ్యాణ్ పూరి కాలనీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి మండపాలలో ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారు ఆశీస్సులు పొందారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో అన్నప్రసాధన వితరణ

## గ్రూప్1 లో ఎంపిక అయిన పిన్నమనేని తాన్యా కు అభినందనల వెల్లువ

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 సిటిజెన్ టైమ్స్ : – మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్.ఆర్ .ఎస్టేట్స్ వాస్తవ్యులు పిన్నమనేని శ్రీనివాసరావు జ్యోతి ల పెద్ద కుమార్తె పిన్నమనేని తాన్యా కు తెలంగాణ రాష్ట్ర గ్రూప్ వన్ ఆఫీసర్ గా ఎంపిక అయ్యారు. ఆదివారం రోజు తాన్యా కి ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి. ఎస్. ఆర్. కె. ప్రసాద్ , మిత్రబృందం తరుపున ఎం.ఆర్. కె.చౌదరి, భాషా, దొప్పలపూడి వినోద్ చౌదరి,శ్రీను,సింహాచలం, రాజేష్,శ్రీకాంత్,చిన్న, బాలు,తదితరులు పాల్గొని హృదయ పూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసి , శాలువాతో సత్కరించారు. చిన్నవయస్సులో గ్రూప్ 1కు ఎంపిక అయి ప్రజలకు సేవ చేసే అవకాశం కలగడం అదృష్టం అని. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించు కోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అలాగే ఆమె తల్లి దండ్రులు ఇచ్చిన ప్రోత్సాహంను ఈ సందర్భంగా అభినందించారు.



## రేపే పి ఓ/ ఏ పీ ఓ టీచర్లకు మండల కేంద్రంలో ట్రెయినింగ్

సెప్టెంబర్ 28 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) మండల పరిధిలోని ఉపాధ్యాయులకు ముఖ్య గమనిక. పిఓ(ప్రోగ్రామ్ ఆఫీసర్) ఏ పీ ఓ (ప్రోగ్రామ్ ఆఫీసర్) విధులకు సంబంధించిన శిక్షణ కార్యక్రమం రేపు, అంటే సోమవారం నాడు నిర్వహించబడుతోంది.మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఈ శిక్షణకు వేదిక. సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.ఈ శిక్షణకు మండల పరిధిలోని ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని మండల విద్యాధికారులను జిల్లా విద్యాశాఖ అధికారి కోరారు. ఉపాధ్యాయులు విధిగా హాజరై, ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు సూచించారు.



## అడెల్లి పోచమ్మ తల్లి నగలు ఎత్తుకున్న ఎస్పీ

సెప్టెంబర్ 28 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)అడెల్లి జాతర ప్రశాంత ముగింపునిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ అడెల్లి పోచమ్మ దేవస్థానం గంగ నీళ్ళ జాతర భక్తుల ఉత్సాహం మధ్య, పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లతో ఆదివారం ప్రశాంతంగా ముగిసింది.జాతర ముగింపు సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల (ఐపీఎస్) యాకర్పల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. సంప్రదాయం ప్రకారం, ఎస్పీ షర్మిల పోచమ్మ తల్లి ఆభరణాలను ఎత్తుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా పోలీసులు విస్తృతమైన ఏర్పాట్లు చేయడంతో, ఈ జాతర ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా పూర్తి అయింది.



## ఎగురుకులాలకు నిత్యవసరాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు ఆపేసిన ప్రభుత్వం

**- ఆరు నెలలుగా బిల్లులు చెల్లించకపోవడం సిగ్గుచేటు.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 28 (నిజం చెబుతాం)నెలల తరబడి బిల్లులు పెండింగ్ పెడితే, గురుకులకు ఆహార పదార్థాలు ఎలా సప్లై చేస్తారు? పిల్లలకు నాణ్యమైన భోజన ఎలా అందిస్తారు?కల్తీ ఆహారంతో గురుకుల విద్యార్థులు ఆసుపత్రుల పాలై ప్రాణాలు వదులుతుంటే ప్రభుత్వానికి పట్టింపు లేకపోవడం శోచనీయం.గురుకుల విద్యార్థులు పస్తులు ఉండకూడదన్న బాధ్యతతో కాంట్రాక్టర్లు అప్పులు తీసుకొచ్చి మరీ భోజనాలు పెడుతున్నారు. ఆ అప్పులు క్రమంగా పెరిగి, వారితో పాటు వారి కుటుంబ సభ్యులు ఆర్థిక భారంతో సతమతమవుతున్నాయి. సుమారు 5000 మంది సరఫరాదారులకు బతుకమ్మ, దీపావళి పండగ సంబరం లేకుండా చేయడం దుర్మార్గం.అధికారులను కలిసి బిల్లులు చెల్లించాలని గోడు వెళ్ల బోసుకుంటున్నా ఈ ప్రభుత్వానికి కదలిక లేదు ఇప్పటికైనా కళ్ళు తెరిచి 6 నెలలుగా ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, గురుకుల పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




## ఆలయాల అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే మాజీ మంత్రి హరీష్ రావు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 28 (నిజం చెపుతాం)ఉప్పల్ లోని శిల్పారామంలో ఆలయాల పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా మన గుడి– మన బలం కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ గవర్నర్ దత్తాత్రేయ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ సూరభి వాని దేవి హాజరైనారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాలు చేయలేని పనులు దేవుడిపై ఉన్న విశ్వాసం, నమ్మకం చేస్తాయని పేర్కొన్నారు. ఆలయాలను అభివృద్ధి చేయడంతో పాటు అర్చకులకు సిబ్బందికి వేతనాలు అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కి దక్కుతుందన్నారు. ఆలయాలకు ఎన్నో నిధులు కేటాయించి అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చామని చెప్పారు . భవిష్యత్ తరాలకు విశ్వాసం నమ్మకాన్ని పెంపొందించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వేణుగోపాలాచారి, దేవి ప్రసాద్ పలువురు నేతలు పాల్గొన్నారు.



# క్రేజ్ కోసమే టీజర్‌లో ఆ డైలాగులు పెట్టాం



కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'కే హాస్య మూవీస్, రుద్రాంష్ సెల్యులాయిడ్ బ్యానర్లపై రాజేశ్ దండ, శివ బొమ్మకు నిర్మిస్తున్నారు. జైన్స్ నాని దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాలో యుక్తి తరేజా హీరోయిన్ కాగా నరేశ్ వీకే, సాయికుమార్, వెన్నెల కిషోర్ వివిధ పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం దీపావళి సందర్భంగా అక్టోబర్ 18న థియేటర్లలోకి రాబోతోంది. ఈ చిత్రబృందం 'ర్యాంప్‌మీట్' పేరుతో శనివారం హైదరాబాద్‌లో మీడియాతో సమావేశమైంది. ఈ ప్రెస్‌మీట్‌లో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడు తూ.. "మా దర్శకుడు జైన్స్ నాని, నేనూ ఈ జర్నీలో స్నేహితులమయ్యాం. తను కథ చెబుతున్నంత సేపూ నవ్వుతూనే ఉన్నా. ఈ సినిమాలో నేను చిల్లరగా ఉంటా.. యుక్తి క్యారెక్టర్ పిచ్చిది. వీళ్లిద్దరు కలిస్తే ఎంత ఫన్ క్రియేట్ అవుతుందో థియేటర్లలో చూస్తారు. ఇలాంటి పిచ్చి గర్ల్‌ఫ్రెండ్ ఉంటే చూసేవాళ్లకూ బూతులు వస్తాయి. ఇటీవల విడుదలైన టీజర్‌లోని ఒకట్రెండు డైలాగులు చూసి సినిమాపై ఓ అభిప్రాయానికి రావొద్దు. క్రేజ్ క్రియేట్ చేసేందుకే ఆ ఎలిమెంట్ (టీజర్‌లోని అభ్యంతరకర పదాలను ఉద్దేశించి)ను ప్రమోట్ చేస్తున్నాం" అన్నారు. హీరోయిన్ యుక్తి తరేజా మాట్లాడుతూ.. "కిరణ్ నా బెస్ట్ కోస్టార్ అని చెబుతాను. 'క'తో కిరణ్ కమ్‌బ్యాక్ ఇచ్చారు. 'కే ర్యాంప్'తో ఆ సక్సెస్ కంటిన్యూ చేయబోతున్నారు" అన్నారు. డైరెక్టర్ జైన్స్ నాని మాట్లాడుతూ.. "కే ర్యాంప్' అంటే బూతు మాట కాదు. కే ర్యాంప్ అంటే కిరణ్ అబ్బవరం ర్యాంప్. సినిమాలో ఆయన క్యారెక్టర్ పేరు కుమార్. అది దృష్టిలో పెట్టుకునే కథ రాశాను. థియేటర్లలో సినిమా చూస్తున్నప్పుడు కూడా కిరణ్ అబ్బవరం ర్యాంప్ అనే అనుకుంటారు" అని చెప్పారు. నిర్మాత రాజేశ్ దండా మాట్లాడుతూ.. 'కే ర్యాంప్ కథ విన్నప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. మా సంస్థలో మరో ఎంటర్‌టైనర్ అని ఫిక్స్ అయ్యా. ఈ దీపావళికి పోటీ ఎంత ఉన్నా మా సినిమా సక్సెస్‌పై పూర్తి నమ్మకంగా ఉన్నాం" అన్నారు. నటుడు నరేశ్, మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్, రచయిత రవి, బ్రహ్మ కడలి, చిత్రబృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంచన యూనివర్స్‌లోకి..

'కాంచన' యూనివర్స్ నుంచి ఇప్పటివరకు మూడు సినిమాలు వచ్చాయి. ఈ సినిమాల సిరీస్ ప్రేక్షకులను ఎంతగా ఆకట్టుకుంటోందో ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. రాఘవ లారెన్స్ లీడ్‌రోల్స్‌లో నటిస్తూ స్వీయదర్శకత్వం వహించిన ఈ ఫ్రాంఛైజీ బాక్సాఫీస్ వద్ద కాసులు కురిపించింది. అయితే, త్వరలో 'కాంచన4' కూడా ప్రేక్షకులను అలరించనుందట. ఇప్పటికే సగం షూటింగ్ పూర్తయ్యిందని కోలీవుడ్ వర్గాల టాక్. ఇందులో బాలీవుడ్ భామ నోరా ఫతేహీ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇందులో పూజా హెగ్డే కూడా భాగమవుతున్నట్టు గతంలో వార్తలొచ్చాయి. అయితే, తాజాగా పూజా ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకుందని సమాచారం. ఆమె స్థానాన్ని రష్మిక మందన్నాతో భర్తీ చేశారట మేకర్స్. రష్మిక ప్రస్తుతం వరుస అవకాశాలతో బిజీగా ఉంది. ఆమె నటించిన 'గర్ల్‌ఫ్రెండ్' విడుదలకు సిద్ధంగా ఉంది. బాలీవుడ్‌లో ఆయుష్మాన్ ఖురానాతో కలిసి రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న 'థామ్మా' అక్టోబర్ 21న థియేటర్లలోకి రానుంది. మడాక్ ఫిల్మ్స్ హారర్ కామెడీ యూనివర్స్‌లో రూపొందుతున్న ఈ రొమాంటిక్ హారర్ చిత్రాన్ని దినేశ్ విజన్, అమర్ కౌశిక్ నిర్మిస్తున్నారు. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ట్రైలర్ ప్రస్తుతం నెట్టింట దూసుకుపోతోంది.

## కానిస్టేబుల్ గీతం కన్నీళ్లు తెప్పిస్తోంది



వరుణ్ సందేశ్, మధులిక వారణాసి, హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'కానిస్టేబుల్'. ఆర్యన్ సుభాన్ ఎస్‌కే దర్శకత్వంలో జాగృతి మూవీ మేకర్స్ బ్యానర్‌పై బలగం జగదీశ్ నిర్మిస్తున్న ఈ సినిమా అక్టోబర్ 10న విడుదలకు సిద్ధమైంది. ఇందులో రామారావు రాసిన ఓ పాటను ప్రముఖ గీత రచయిత చంద్రబోస్ ఆలపించారు. ఈ ఎమోషనల్ సాంగ్ తాజాగా విడుదలైంది. హైదరాబాద్‌లో శనివారం ఏర్పాటుచేసిన ఈ గీతావిష్కరణ కార్యక్రమానికి ప్రముఖ నటుడు, దర్శక నిర్మాత ఆర్ నారాయణమూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ.. "సమాజంలో పోలీసులు పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయం. చట్టాన్ని కాపాడుతూ నిజాయితీగా పనిచేసే పోలీసులు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంటారు. అలాంటి నిజాయితీ కలిగిన ఓ కానిస్టేబుల్ ఇతివృత్తంతో ఈ చిత్రాన్ని రూపొందించడం అభినందనీయం. ఈ పాట మనసును ఎంతగానో హత్తుకుంటోంది. చంద్రబోస్ తన గాత్రంతో కన్నీళ్లు తెప్పించారు" అన్నారు. హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ.. "చక్కటి డ్రామా, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషనల్, సస్పెన్స్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను అలరిస్తుందీ సినిమా. నా కెరీర్‌కు మరో మలుపు అవుతుంది" అని చెప్పారు.

## ప్యారడైజ్ నుంచి శికంజ మాలిక్ వచ్చాడు



నాని, శ్రీకాంత్ ఓదెల కాంబోలో వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ చిత్రం 'ది ప్యారడైజ్'. ఈ సినిమా నుంచి ఏ అప్‌డేట్ వచ్చినా సినీప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. హీరో నాని పోషిస్తున్న పాత్రకు 'జడల్' అని విచిత్రమైన పేరును ప్రకటించడంతోనే సంచలనం సృష్టిం చిందీ సినిమా. ఈ సినిమాలో విలక్షణ నటుడు మోహన్‌బాబు ఓ కీలక పాత్ర పోషిస్తున్నారంటూ ఇంతకాలం ప్రచారం జరిగింది. ఈ వార్తలను నిజం చేస్తూ మేకర్స్ సినిమాలో కలెక్షన్ కింగ్ ఓ పవర్‌ఫుల్ విలన్ పాత్రను పోషిస్తున్నారని అధికారికంగా ప్రకటించారు. మోహన్ బాబు పాత్రను 'శికంజ మాలిక్'గా పరిచయం చేస్తూ ఆయన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. టీమ్ విడు దల చేసిన రెండు పోస్టర్లు మోహన్‌బాబు ఐకానిక్ చారిష్మాను అద్భుతంగా ఆవిష్కరిస్తున్నాయి. షర్ట్ లేకుండా గన్, కత్తి పట్టుకుని సిగార్ కాలుస్తూ రగ్గడ్, ఇంటెన్స్ లుక్‌లో ఉన్న ఓ పోస్టర్ అదిరిపోయింది. మరో లుక్‌లో రెట్రో అవతార్‌లో సిగార్ కాలుస్తూ భుజంమీద గన్ పెట్టుకొని స్వాగ్‌తో నడుచుకుంటూ వస్తున్నట్టున్న లుక్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. ఈ రెండు లుక్స్ ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## సీక్వెల్‌లో వీళ్లే సూపర్ హీరోలు!



మలయాళ ఇండస్ట్రీలో చిన్న సినిమాగా విడుదలై బ్లాక్‌బస్టర్ అందుకున్న తాజాచిత్రం 'లోక చాప్టర్ 1చంద్ర'. కల్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాలో నెస్లన్, చందు, సాయికుమార్ కీలక పాత్రల్లో కనిపించారు. మలయాళ స్టార్స్ దుల్కర్‌సల్మాన్, టొవినో థామస్ అతిథి పాత్రల్లో అలరించారు. డొమెనిక్ అరుణ్ తెరకెక్కించిన ఈ సినిమాకు హీరో దుల్కర్ సల్మాన్ నిర్మాత. ఆగస్టు నెలాఖరున విడుదలైన ఈ సినిమా దాదాపు రూ. 270 కోట్లకుపైగా వసూళ్లతో రికార్డ్స్ సృష్టించింది. దే సినిమా తెలుగులో 'కొత్త లోక'గా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇక్కడా సత్తా చాటింది. ఇలా ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావటంతో మేకర్స్ తాజాగా సీక్వెల్‌ను ప్రకటించారు. 'లోక చాప్టర్2'గా రూపొందించనున్నట్టు తెలుపుతూ ఓ అనౌన్స్‌మెంట్ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియో సీక్వెల్‌పై అంచనాలను పెంచేసింది. తొలిభాగంలో గెస్ట్ రోల్స్ చేసిన దుల్కర్, టొవినో ఈ సీక్వెల్‌లో ప్రధాన పాత్రల్లో నటించబోతున్నారు. సూపర్ హీరో కాన్సెప్ట్‌తో రూపొందిస్తున్న ఈ సినిమాను హాలీవుడ్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకోసం దాదాపు రూ. 150 కోట్లు ఖర్చు చేయనున్నారు. త్వరలో షూటింగ్ ప్రారంభించుకోనున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

## అందరూ సిద్ధంగా ఉండండి



జూనియర్ ఎన్టీఆర్‌కొరటాల శివ కాంబోలో వచ్చిన సినిమా 'దేవర'. గత ఏడాది సెప్టెంబర్ నెలాఖరున రిలీజైన ఈ పాన్ ఇండియా మూవీ బ్లాక్‌బస్టర్ సక్సెస్ సాధించింది. విడుదలకు ముందే ఈ సినిమాకు పార్ట్-2 ఉంటుందని మేకర్స్ ప్రకటించారు. దానికి తగ్గట్టుగానే పార్ట్-1లో కథను సగమే చూపించారు. అయితే నెలలు గడుస్తున్నా సీక్వెల్‌పై ఎలాంటి అప్‌డేట్ రాలేదు. పార్ట్1 విడుదలై ఏడాది పూర్తయింది. 'దేవర2' చిత్రానికి సంబంధించి ఇప్పటివరకూ ఎలాంటి అప్డేట్ లేకపోవడంతో, అసలు పార్ట్2 ఉంటుందా.. లేదా? అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. సరిగ్గా ఏడాది తర్వాత ఎట్టకేలకు దీనిపై క్లారిటీ వచ్చింది. తాజాగా 'దేవర2'పై చిత్రబృందం ఓ కీలక అప్డేట్ పంచుకుంది. 'దేవర' వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్మాణ సంస్థ సీక్వెల్ పోస్టర్‌ను సోషల్‌మీడియాలో రిలీజ్ చేసింది. అందరూ 'దేవర2' కోసం సిద్ధంగా ఉండాలంటూ పోస్ట్ పెట్టింది. 'ప్రతి సముద్ర తీరాన్ని వణికించి నేటికి ఏడాది పూర్తయింది. ప్రపంచం ఎప్పటికీ గుర్తుంచుకునే పేరు దేవర. అది తాను సంపాదించిన ప్రేమ అయినా, తాను చూపిన భయం అయినా.. ఎప్పటికీ మర్చిపోలేరు. ఇప్పుడు 'దేవర2' కోసం అందరూ సిద్ధంగా ఉండండి' అని ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థ పోస్ట్ పెట్టింది. ఈ సందర్భంగా 'దేవర2' టైటిల్ లోగోతో కూడా పోస్టర్ షేర్ చేశారు. దేవరగా ఎన్టీఆర్ సముద్రపు ఒడ్డున కూర్చున్న ఈ పిక్ ఆకట్టుకుంటోంది.